1895 నుంచి
నిర్దుష్టమైన వజ్రముల కొరకు
సురాజ్‌మల్స్
313, ESPLANADE, MADRAS-1

Reg. No. M 1118

సంపుటం 41 సంచిక 309

ఆంధ్రపత్రిక

FOUNDED BY DESODHARAKA K. NAGESWARA RAO

సుప్రసిద్ధ ఆయుర్వేద ధూపమూలికా ఔషధములు
లభించును
కేటలాగు సులభ... ఉచితం
సర్వ మహా వ్యాధులకు అత్యుత్తమ చికిత్స
జి.వి.రెడ్డి & కం. గోపాలపురం
REGD. తా. గో. డిస్టిలర్స్

32846

మంగళవారం 9-2-1960 THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

సరిహద్దువివాదంలో చైనా ధోరణి నిజాయితీ అమోదించదు

పార్లమెంటు బడ్జెట్ సమావేశం ప్రారంభిస్తూ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ స్పష్టీకరణ

ప్లాటినం బంగారంగా మార్పు
భారత శాస్త్రజ్ఞుల ప్రతిభ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: భారతీయ అణుశక్తి శాస్త్రజ్ఞులు విజ్ఞాన ప్లాటినంను బంగారంగా మార్చారు.

ప్లాటినం తీగెను ఒకదాన్ని న్యూక్లియర్ రియాక్టర్‌లో వుంచి అణుకిరణాలను దానిమీదికి జోరుగా ప్రసారం చేయగా అది బంగారమైపోయింది.

ఈ ప్రయోగం ప్రస్తుతం ఇక్కడ జరుగుతున్న ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనంలోని భారతీయ అణుశక్తి సంఘం శాలలో జరిగింది.

ఇది వింతగానీ, కొత్తగా సాధించిందిగానీ, కాదనీ, నిత్యకృత్యంగా జరిగే ప్రధాన పరిశోధనలలో ఇదొకటి అనీ ఈ శాస్త్రజ్ఞులు అన్నారు. వీరు ఈమధ్య ఇటువంటివి ఇంకా కొన్ని చేశారు. నల్లరాను కాన్సరస్‌గానూ అలూమినియంను సోడియంగానూ మార్చారు.

ధరల అదుపుకు అన్ని వర్గాల కృషి అవసరం

రిజర్వుబ్యాంకు గవర్నర్ విజ్ఞప్తి

కలకత్తా, ఫిబ్రవరి 8: దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న ధరలపట్ల ఆందోళన ప్రకటిస్తూ, ఈ పరిస్థితిని అధిగమించటానికి అన్ని వర్గాలూ వాగ్ ఎంతో క్రమశిక్షణలో నిర్విరామంగా కృషి చేయవలసివున్నదని రిజర్వుబ్యాంకు గవర్నరు శ్రీ హెచ్. వి. ఆర్. అయ్యంగార్ హెచ్చరించారు.

ద్రవ్యంయొక్క సుస్థిరతను పాటించుకుంటూ త్వరితగతిన వృద్ధిచెందుతున్న ఆర్థిక వ్యవస్థను సమతితో ఎట్లా తీయగలగాలి అన్నది శీఘ్ర ఆర్థిక సమస్యలలోని ప్రధానాంశమని, కలకత్తా విశ్వవిద్యాలయం తాలూకు ఆర్థిక శాస్త్రశాఖ వజ్రోత్సవాలలో ప్రధాన అతిథిగా ప్రసంగిస్తూ శ్రీ అయ్యంగార్ తెలిపారు.

పంచవర్షప్రణాళికలు మూలధన ప్రక్రియలద్వారా ఈ సమస్యను పరిష్కరించటం అసాధ్యమని హెచ్చరించారు. రిజర్వుబ్యాంకు గవర్నరు ఇంకా ఈవిధంగా పేర్కొన్నారు.

'అసలు సమస్య' పాదాభివృద్ధికి సంబంధించినది. దారిద్ర్యంతో చివికిపోయిన జనభాగంనుంచి తగినంతమంది పాదాభివృద్ధికి త్యాగభావాలను ప్రదర్శించగల శక్తి తమకు ఉన్నట్లు ఈ శతాబ్దంలోని ప్రథమార్థంలో ఆ ప్రజలు నిరూపించారు. బ్రిటిష్ పాలనను త్రోసిపుచ్చటంలో అలాంటి ఉదాత్త గుణాలను రగుల్కొల్పజేయటం ఎంతటి కష్టమైనదో కాదు. ఈ శతాబ్దంలోని ద్వితీయార్థంలో ఆకలి దారిద్ర్యాలనే శత్రువును పారద్రోలటం ఇప్పటి పెద్ద సమస్య. ఈ సమస్యను పరిష్కరించటానికి ఇంకా ఎక్కువ ఉదాత్త త్యాగభావాలు అవసరం. అలాంటి త్యాగశక్తి మనకు ఉన్నదనే నేను భావిస్తున్నాను. రాజకీయ అవకాశాలను సద్వినియోగం చేయటంలోనే దీనికి పరిష్కారమైన పరిష్కారం ఇమిడి ఉన్నదని శ్రీ అయ్యంగార్ ప్రసంగించారు.

కుటుంబ నియంత్రణ ప్రాధాన్యం

ఈ సందర్భంలో జనాభా సమస్యను ప్రస్తావిస్తూ రిజర్వుబ్యాంకు గవర్నరు ఇంకా ఇలా అన్నారు. 1951 లో జనాభాలెక్కల కమిషనర్ శ్రీ ఎ. గోపాలస్వామి అయ్యంగార్ ఆలోచనలేకుండా ఊరికే హెచ్చిపోతున్న కొన్నిటి సమస్యను ప్రభుత్వ పైపైకి తెచ్చి వాటిమూలంగా ఆవరించిన సమస్య ఎంతో విషమం అయ్యేదీ తీవ్రంగా హెచ్చరించి ఉన్నారు. అప్పటికీ ఈ హెచ్చరికను ఎవరూ ఖాతరు చేయలేదు.

ప్రభుత్వం ఇప్పుడు దానినిగురించి జాగ్రత్తపడ్డ కుటుంబ నియంత్రణను బోధించటానికి చర్యలు తీసుకున్నది. ఒక్క ప్రభుత్వ ప్రయత్నాలవల్ల ఈ సమస్య పరిష్కారం అయ్యేదికాదు. ఈ సమస్య యొక్క తీవ్రతను ముందు గ్రహించాలి. రెండవది-దాని కొరకు పాటుపడాలి. ఇదివిధమైన పరిస్థితిని ఎదుర్కొన్న జపానీ, హాలెండు లాంటి దేశాలు ఈ సమస్యకు ఒక పరిష్కారాన్ని కనుగొనటంలో తగినంత ధైర్యాన్ని ప్రదర్శించాయి. ఈ పనులను ఎగరగొట్టటంలో మనం కూడా తగినంత ధైర్యసాహసాలను ప్రదర్శించకపోతే లేదా అనేదే ప్రధాన విషయం.

ఆర్థిక పురోగమనానికి ప్రభుత్వం తగినంత ప్రోద్బలం ఇవ్వకపోతే అసలు విషయం కొనటం ఒక వ్యవసాయ కృతిమైన ప్రాతిపదిక ఆధారంగా పారిశ్రామిక అభివృద్ధిని పెగిరించకపోతుంది. కేవలం ఆర్థికమైన మార్పు తోడ్పడే ఖండితమైన ఆదరణ పద్ధతులను నియమాలను నిబంధనలను ప్రభుత్వం బలపరిచినా చొప్పించలేదని శ్రీ అయ్యంగార్ వివరించారు.

ఆర్థికరంగంలో కలవరపాటులు పెట్టడం ఇప్పుడు మారిపోయిందనీ భారతదేశంయొక్క ద్రవ్యాన్ని ఆశించకుండా అనేక ప్రపంచదేశాలు భారతదేశంలో కొన్ని పెద్ద పెట్టుబడులను పెట్టబడి ఇచ్చుతున్నాయనీ రిజర్వు బ్యాంకు గవర్నరు చెప్పారు.

జాగీర్దార్ల ప్రాసాదాలు

హైదరాబాదు, ఫిబ్రవరి 7:— జంటనగరాలలో చిన్న పరిశ్రమలను నెలకొల్పేందుకు ఖాళీగా ఉన్న జాగీర్దారుల భవనాలను స్వాధీనం చేసుకోవలసివస్తే చిన్న పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ సూచించారు.

ఈ భవనాల యజమానులు ప్రభుత్వంతో సహకరించి, నిరుద్యోగ ప్రాంతాలలో నిరుద్యోగులుగా ఉన్న వారికి పనులు కూడ పెంచుతూ తీసుకొచ్చిన ఆర్థికాలు అమలు అయ్యేట్లు చూడాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

'జంటనగరాలలో నిరుద్యోగుల ఉపశమనపట్ల ప్రత్యేక శ్రద్ధతో ఇంకా ఇంకా వాణిజ్య పరిశ్రమలశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ ధర్మారెడ్డి నియమకులయ్యారు. ఆయనకు పారిశ్రామిక సలహాదారుడుగా శ్రీ కె. సి. రావు పనిచేస్తారు' అని మంత్రి ప్రకటించారు.

బర్మా ఎన్నికల్లో ఉనుపక్షానికి విజయావకాశం

ఇప్పటికిఫలితాలు తెలిసిన 33 స్థానాలలో 30 స్థానాలు కైవసం

రంగూన్, ఫిబ్రవరి 8: నేనకటి బర్మా పార్లమెంటు ఉభయ సభలకు జరుగుతున్న 'క్లీన్' వర్గం బర్మా పార్లమెంటు దిగువసభ ఎన్నికల్లో ప్రభుత్వపక్షమైన విజయాన్ని సాధించే సూచనలు కనిపిస్తున్నాయి. నేటి రాత్రి 10 గంటల దాకా ప్రకటించిన 33 స్థానాలలో 30 స్థానాలు ఈ క్లీన్ వర్గమే గెల్చుకున్నది. ఉప్పు, రంగూన్ తూర్పు నియోజకవర్గం నుంచి 21 వేల ఓట్ల అధిక్యతతో ఎన్నిక అయినారు. గరిష్ఠ పోటీ చేసిన 'స్టేబుల్' వర్గం అభ్యర్థి కేవలం కొంచెం పైచిలుకు మాత్రంతోనే సరిపుచ్చుకోగలిగారు.

ఈ ఎన్నికలలో పోటీ చేసున్న 'స్టేబుల్' వర్గానికి ఇంకొకవరకు ఒక ఒక స్థానం లభించింది. ఈ వర్గం అభ్యర్థులు సహా ఘోరంపరాభూతులు కాలేదు. ఈతీరుయాన్నే, ఈ ఎన్నికల్లో 'స్టేబుల్' వర్గం దాదాపు తుడిచిపెట్టుకొని పోయేటట్లే కన్పిస్తున్నది. ఈ వర్గం వ్యవస్థాపకుడు మాజీ ప్రధాని అయిన ఊబాన్వే 7 కేవలం ఓట్ల తేడాతో అతిదారుణంగా పరాజయం పొందారు.

మాజీ ఉపప్రధాని 'స్టేబుల్' వర్గం నాయకుడు అయిన ఊక్యోనిన్ మాజీ ఆర్థిక మంత్రి ఖిన్‌మాంగ్ దాలేలు కూడా 'క్లీన్' వర్గం అభ్యర్థుల చేతుల్లో చిత్తుగా ఓడిపోయారు.

ఇదివరకు వివిధ జిల్లాలలోను ప్రకటించిన 10 ఫలితాలు 'క్లీన్' వర్గం అభ్యర్థులకే దక్కాయి.

మొనివా నియోజకవర్గంలో 'ఓపు' అనే బర్మా పత్రిక సంపాదకుడు ఊక్యోన్యా 'స్టేబుల్' టికెట్ మీద పోటీ చేసిన లివ అన్నగారైన పోటీనీను ఓడించారు.

ఇంకా మాండలే, మాల్మీన్, బాసీన్, పెగూతో రావడిమానివా, చిన్ రాష్ట్రము, హెన్‌జాదా కేంద్ర నియోజకవర్గాలలోకూడా 'క్లీన్' వర్గం విజయపరంపర సాధించింది.

పార్లమెంటు ఉభయ సభల సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8: రాష్ట్రపతి ప్రసంగం పూర్తిఅయినతరువాతి, పార్లమెంటు ఉభయసభలూ కొద్దిసేపు విడి, మళ్లీ సమావేశమై వాయిదాపడ్డాయి.

లోక్‌సభకు కొత్తగా ఎన్నికైన సభ్యుడు శ్రీ డి. సి. మల్లిక్ ప్రమాణస్వీకారం చేశారు.

ప్రపంచాభిప్రాయానికి తలఒగ్గి మనతో పెకింగ్ ఒప్పందానికి రాగలదని ఆశాభావం

శాంతియుత పరిష్కారాన్ని వాంఛిస్తున్నా దేశస్వాతంత్ర్య రక్షణకు ప్రభుత్వం కృతనిశ్చయమై ఉన్నదని హామీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8: ఉభయదేశాల ఉమ్మడి సరిహద్దు విషయంలో చైనా తనంత తానుగా చేసిన నిర్ణయాలవల్ల, అవలంబించిన చర్యలవల్ల కలిగే పరిణామాలను భారత ప్రభుత్వం ఆమోదించదు అని రాష్ట్రపతి డా. రాజేంద్రప్రసాద్ ఇవాళ పార్లమెంటు బడ్జెట్ సమావేశాన్ని ప్రారంభిస్తూ ప్రకటించారు.

సరిహద్దులు లేకలేక భారత సరిహద్దు ప్రాంతంపై చైనా దురాక్రమణ చేసినందుకు రాష్ట్రపతి విచారం ప్రకటించారు. చైనా తనకు తానై బలప్రయోగానికి దిగడం నమ్మకద్రోహమని డా. ప్రసాద్ అన్నారు.

దేశాన్నిరక్షించుకోవాలని కృతనిశ్చయంగా ఉంటూ సముచితమైనపరిస్థితులలో వివాదాన్ని శాంతియుతంగా తేల్చుకోడం ప్రభుత్వ విధానమని ప్రకటించారు. తమ చర్యను ప్రపంచమంతా గర్హిస్తున్నదని చైనా ఇప్పటికైనా గ్రహించి సరిహద్దు వివాదంలో భారతదేశంతో ఒప్పందానికి రాగలదని ఆశిస్తున్నాను అన్నారు.

బొంబాయి, రాష్ట్రాన్ని రెండుగా విడగొట్టాలనీ పునర్వ్యవస్థీకరించేందుకు ప్రస్తుత సమావేశాలలో బిల్లు ప్రతిపాదనవుతుందని రాష్ట్రపతి చెప్పడంతోనే ముగించారు.

త్రివర్ణపతాకం సంబంధి ప్రస్తావన

1950-51 ప్రాంతాలలో పంచవర్షప్రణాళిక రంగాలలో సాధించిన ప్రగతి గురించి రాష్ట్రపతి ప్రస్తావిస్తూ, ఆ ప్రగతి ఆ పంచవర్షప్రణాళిక లక్ష్యమని చెప్పారు.

త్వరలో జరగనున్న కేరళలో రాష్ట్రపతి పాలన రద్దుచేసి ప్రజాస్వామ్యరాజ్యాంగ రీతిలో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడం అవుతుందని చెప్పారు.

అంతర్జాతీయ పరిస్థితి ప్రస్తావించి, యుద్ధంలేని ప్రపంచం అతి గడ్డుగా మారినట్లు కన్పిస్తున్నదని రాష్ట్రపతి వ్యాఖ్యానించారు. సమస్యలు అధికమవుతున్నాయనీ, ఇవి ఎప్పుడు ఎలా పరిష్కారమవుతాయో తెలియదనీ, కృష్ణమేనన్ "శాంతిదూతగా అభివర్ణిస్తుంటే రాకెట్ యుగంలో శాంతిదేశం ఎదురుదాడిస్తోందనా" అన్నారు.

నిరాయుధీకరణ, సుస్థిర శాంతిస్థాపన విషయంలో అమెరికా-సోవియట్ సాగిస్తున్న ప్రయత్నాలకు భారతదేశ సద్భావం, నైతిక సహకారం అందించగా ఉన్నదని రాష్ట్రపతి హామీ ఇచ్చారు.

రాష్ట్రపతి తమ ప్రసంగాన్ని మొదట హిందీలోనూ, అతిత్వరితగతి ఇంగ్లీషులోనూ చదివారు. ప్రసంగం చదవడానికి గంటసేపు పట్టింది. మామూలుగా ఇంతసేపు చదివేవారు.

ప్రసంగం వివరాలు

రాష్ట్రపతి ప్రసంగం వివరాలు:-

"గడచిపోయిన పంచవర్షంలో మా ప్రభుత్వం, మన ప్రజలకూడా జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమాలలో గణనీయంగా కంటే హెచ్చుగా కృషి చేశారు. ఆర్థిక, సాంఘిక రంగాలలో అభివృద్ధికర అవకాశాలు. అవసరాల సంగతి మన ప్రజలు, పల్లెలలోని వారు పట్టణాలలోని వారుకూడా వాటికి హెచ్చుగా తెలుసుకుంటున్నారు. నిత్యజీవితానికి, జీవనపరిస్థితులను మెరుగుపరుచుకోవడానికి విని ప్రధాన్యాన్ని కలిగిస్తున్నారు.

"భారత భూభాగంలో, పాంప్రదాయబద్ధమై, స్పష్టంగా నిర్వచించబడిన మన సరిహద్దులలో చైనా సైన్యాలు చొచ్చుకురావడం మన ప్రజలకు తీవ్ర మైన ఆందోళనను కలిగించింది. వ్యాయామైన కొన్ని ప్రశ్నలకు, జాతీయ పునర్నిర్మాణానికి చేస్తున్న కృషికి మరింతగా భంగాన్ని పెంచాయి.

"మన సరిహద్దులో ఈ పరిణామాలకు మన ప్రభుత్వం విచారిస్తున్నాము. ఉభయదేశాల సంబంధాలకు ప్రాతిపదికగా వాటిని ఈ ఒప్పందాలు అంగీకరించుకున్న సూత్రాలను పాటించకపోవడం చైనా వ్యతిరేకించినందున ఇవి సంభవించాయి. దీనివలన మన ఎన్నికలకు వచ్చిన ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి దోహదం ధారణీత్యాగను, రక్షణ నిర్వాహణ దృష్ట్యాను మా ప్రభుత్వం తీసుకుంటే, నిర్ణీతమైన చర్యలు తీసుకున్నది.

"ప్రభుత్వపు సైనిక బలాలు లేని ప్రాంతాలలో, ఉమ్మడి పరిధులకద్దమన పోరుసుడికం తీసుకు తెలుగా బల ప్రయోగానికి దిగిన గుడు నా ప్రభుత్వం మరింతగా విచారిస్తున్నది. ఇది నమ్మశక్యం కాని విషయం. అయినా వివిధ జాతులమధ్య సంబంధాలకు ప్రాతిపదికగా కావాలని మనం నిశ్చయిస్తున్న సూత్రాలకు మీద విశ్వాసాన్ని మనం కోల్పోవలసి వస్తుంది.

ఈ సమస్యపై ఉభయదేశాల వాదనలను పరిశీలించి, నా ప్రధాని.

(పేజీ 5 చూడండి)

కేంద్ర ఎకనామిక్ కన్సల్టేటివ్ సంఘం సమావేశం ఢిల్లీలో మొన్న 6 వ తేదీన జరిగింది. రెవెన్యూ పౌరవ్యయాలశాఖమంత్రి డా. గోపాల రెడ్డి అధ్యక్షత వహించారు.

కేరళలో ఉమ్మడి మంత్రివర్గం

రాష్ట్రకాంగ్రెస్ సుముఖత: శాసనసభలో ఐక్యపక్ష నిర్మాణావకాశం

తుది నిర్ణయాలకు నాయకుల ఢిల్లీ యాత్ర

తిరువేంద్రం, ఫిబ్రవరి 7: కేరళ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఆర్. శంకర్. నేటి సాయంకాలం ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ సమావేశం పూర్తికాగానే పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ "రాష్ట్రంలో ఏదో ఒకరకమైన ఉమ్మడి మంత్రివర్గనిర్మాణానికి కార్యవర్గభ్యులు సుముఖులుగాఉన్నారు" అని ప్రకటించారు. కాంగ్రెసు ద్వారా ఏకీకృత ప్రభుత్వస్థాపన, ఒకవేళ సాధ్యపడినప్పటికి కూడా, సకార్యవర్గసభ్యులకు యిష్టంలేదనికూడా వివరించారు.

కేరళ మంత్రివర్గ స్వరూపం, స్వభావాలు ఎలా ఉండగలవో పూర్తిగా తెలియడంలేదు కాని కాంగ్రెసు, ప్రజాపోషకులు ముస్లిం లీగులతో కూడిన ఐక్యకూటప్రభుత్వ నిర్మాణానికి అవకాశాలు కలవన్న సూచనలు వున్నాయి.

ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం ఎలాంటి నిర్ణయాన్ని అధికారరీత్యా చేయలేదని, తుదినిర్ణయ బాధ్యతను కాంగ్రెసుకేంద్రపార్లమెంటరీబోర్డుకు వదలిపెట్టారని కూడా శ్రీ శంకర్ చెప్పారు.

కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు, శ్రీ యు. ఎస్. నబర్, కాంగ్రెస్ కార్యదర్శి, శ్రీ పాదిక్ అలీ కాంగ్రెసుకేంద్ర పార్లమెంటరీబోర్డు తరఫున కేడిచ్చుట ప్రజాస్వామ్య పక్షాల నాయకులతో చర్చలు జరపనున్నారు. ఎన్నికల అనంతరం పరిస్థితులపై ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ సభ్యుల అభిప్రాయాలు తెలుసుకోవడానికి హాజరైనారు.

శ్రీ నబర్, పాదిక్ అలీ రేపు ఇక్కడనుంచి ఢిల్లీ వెడుతున్నారు. కాంగ్రెసుకేంద్ర పార్లమెంటరీ బోర్డుకు కేరళ ప్రదేశ్ కాంగ్రెసు అభిప్రాయాలు తెలియజేయడానికిగాను దాని ప్రతినిధులు. అయిదుగురుకూడా వీరికంటె ఢిల్లీ వెడుతున్నారు. వీరిలో ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ శంకర్, మాజీ అధ్యక్షులు శ్రీ ఎ. కె. దామోదర మీనన్, పాత అసెంబ్లీలో కాంగ్రెసు పక్షం నాయకుడు శ్రీ పి. టి. చాకో, ఉపనాయకుడు శ్రీ పి. పి. తోయ, మాజీ ముఖ్యమంత్రి శ్రీ పనంపల్లి గోవిందమీనన్ వున్నారు.

ఢిల్లీనుంచి తాము ఎనిమిదో 12 వ తేదీకి తిరిగివస్తామని, అప్పటికి కొత్త మంత్రివర్గ నిర్మాణ సమస్యలపై తుది నిర్ణయం జరగగలదని శ్రీ శంకర్ చెప్పారు.

మొన్న జరిగిన ఎన్నికలలో ప్రజాస్వామ్యపక్షాలకు ఘనవిజయాన్ని సమకూర్చినందుకు పోట్లాడిన, ప్రజాపోషకులను, ముస్లిం లీగులను అభినందిస్తూ కేరళ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ తీర్మానం చేసింది.

పరస్పర నియోజకవర్గంలో అధికార కాంగ్రెసు అభ్యర్థితో పోటీచేసి పోడించిన శ్రీ కృష్ణమేనన్ సందర్భంలో ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు తొలుత లిఖితంగా తొలగించారు. ఆ చర్యను ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం సమర్థించలేదు. ఆయనను ఇంకా తీసుకోవలసివచ్చినదని చర్యను వాయిదా వేశారు.

(పేజీ 5 చూడండి)

"మా ఆవిడ ఎక్కడుంటారా? లేదు సమాజ సేవకు పోయింది"

బీట్రగుంటలో ఘోర విషాద సంఘటన

ఒంగోలు, ఫిబ్రవరి 7: బీట్రగుంటలో వెంకయ్య అనే రైల్వే ఉద్యోగి భార్య, తన నలుగురు కూతుళ్లను ఉలవపల్లి శివాలయం కోనేరులో పడత్రోసి, రైలుక్రింద పడి ఆత్మహత్య చేసుకున్నది.

పెద్దకూతురు వివాహం విషయమై కుటుంబంలో ఏవో అభిప్రాయ భేదాలు వచ్చాయనీ, ఈ కారణంగానే ఈ విషాదసంఘటన సంభవించిందనీ తెలియవచ్చింది. కోనేరులో త్రోయబడి, దుర్మరణం పాలైన నలుగురు బాలికలు 11, 8, 6 5 ఏళ్ల వయస్సు కలవారు. వీరంతా బీట్రగుంట రైల్వే పాఠశాలలో చదువుకునే వారు.

తల్లి తన నలుగురుపిల్లలను గత నెల 29 వ తేదీ రాత్రి కోనేరులో పడిత్రోసిందట. మరునాడు ఉదయం శవాలు కోనేరులో తేలాయి. తల్లిశవం కూడా ఆరోజే రైలుకట్టవద్ద కనిపించింది.

రైల్వేపోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం. ఎస్ హుస్సేన్ (ఒంగోలు) సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్. ఎ. బాదర్ (బీట్రగుంట) దర్యాప్తు జరుపుతున్నారు. (స్వ. వి.)

నల్గురుకూతుళ్లనుకోనేయిపాలు చేసి ఆత్మహత్య చేసుకున్న తల్లి

బీట్రగుంటలో ఘోర విషాద సంఘటన

ఒంగోలు, ఫిబ్రవరి 7: బీట్రగుంటలో వెంకయ్య అనే రైల్వే ఉద్యోగి భార్య, తన నలుగురు కూతుళ్లను ఉలవపల్లి శివాలయం కోనేరులో పడత్రోసి, రైలుక్రింద పడి ఆత్మహత్య చేసుకున్నది.

పెద్దకూతురు వివాహం విషయమై కుటుంబంలో ఏవో అభిప్రాయ భేదాలు వచ్చాయనీ, ఈ కారణంగానే ఈ విషాదసంఘటన సంభవించిందనీ తెలియవచ్చింది. కోనేరులో త్రోయబడి, దుర్మరణం పాలైన నలుగురు బాలికలు 11, 8, 6 5 ఏళ్ల వయస్సు కలవారు. వీరంతా బీట్రగుంట రైల్వే పాఠశాలలో చదువుకునే వారు.

తల్లి తన నలుగురుపిల్లలను గత నెల 29 వ తేదీ రాత్రి కోనేరులో పడత్రోసిందట. మరునాడు ఉదయం శవాలు కోనేరులో తేలాయి. తల్లిశవం కూడా ఆరోజే రైలుకట్టవద్ద కనిపించింది.

రైల్వేపోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం. ఎస్ హుస్సేన్ (ఒంగోలు) సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్. ఎ. బాదర్ (బీట్రగుంట) దర్యాప్తు జరుపుతున్నారు. (స్వ. వి.)

స్వతంత్రపార్టీ పతాక

బెంగుళూరు, ఫిబ్రవరి 8 నీలం రంగు మధ్యలో తెల్ల నక్షత్రం స్వతంత్రపార్టీ జెండాగా ఉండాలని, ఇక్కడ సమావేశమవుతున్న కేంద్రపార్టీ వ్యవస్థాపక సంఘం నిర్ణయించింది. ఈజెండా ఇంచు మించు స్వరాజ్య సమితి జెండామాదిరి ఉంటుంది.

వ్యవస్థాపక సంఘ సమావేశంలో నిబంధనావళి విధాన ప్రకటన తయారైనాయి. సమావేశం నేటితో ముగిసింది.

నిబంధనావళిని, పార్టీ విధాన ప్రకటనను పార్టీలో జరిగే ప్రతినిధుల సమావేశంలోనూ, దేశీయ సమ్మేళనంలోను ప్రతిపాదించి, ఆమోదించాలని వచ్చేవరకు ఇంకా తీసుకోవలసిన చర్యలు వాయిదా వేశారు.

(పేజీ 5 చూడండి)



దాదాపు వ్యవసాయ శిక్షణశాల విద్యార్థులు. అధ్యాపకులు ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనమును చూచుటకు ఢిల్లీ వచ్చినప్పుడు శ్రీ పండిత నెహ్రూని సందర్శించారు.

కావలెను

కావలి, అమెరికన్ బాప్టిస్టు మిషన్ మిడిల్ స్కూలునకు (1) సిక్రోగ్రాఫరీ - ఇంగ్లీషులో డిక్టేషన్ తీసికోవగలిగి వుండవలెను. (2) జూనియర్ తెలుగు పండిట్ కావలెను. కరస్పాండెంటుకు దరఖాస్తు చేయవలెను.

నోటీసు

11-11-59 వ తేదీన వినిమా ఫిల్మ్ వ్యాపారము చేయుటకుగాను వడ్డీ శ్రీరాములు, యార్లగడ్డ ధనరాజు చిరునామా కలిగిన భాగస్వాముల పత్రము రద్దు చేసుకొని వ్యాపారము ముగించడమైనదని ఇందుమూలముగా తెలియజేయడమైనది. లోకులకు ఇవ్వవలసిన బాకీలు లేవు.

వడ్డి శ్రీరాములు, యార్లగడ్డ ధనరాజు.

గుంతకల్లు మునిసిపాలిటీ

ప్రకటన

1960-61 వ సం॥కు గుంతకల్లు పురపాలక సంఘమువారి ప్రాథమికవినియోగములో నున్న దిన, వారపు మార్కెట్లు, బస్సుస్టాండు, బండ్లదొడ్లు, కమేలాలు, హంపయ్య స్టాలు గదులు మొదలగు వాటి గుతలు 1960 ఫిబ్రవరి 22వ తేదీన (సోమవారం) ఉదయం 11 గంటల లగాయతు ఆవరమైనంతి వరకు పురపాలక కార్యాలయములో మునిసిపల్ కమీషనరు గారిచే గాని లేక వారిచే నియమింపబడిన వారిచే గాని బహిరంగముగా వేలము వేయబడును.

పై వేలములోని మరితులు మిందలుగ మరి మునిసిపల్ ఆఫీసు పనిచేయు వేళలయందు తెలిసికొనవచ్చును.

(సం) టి. ఏ. గురుమూర్తి,
మునిసిపల్ - కమీషనరు.
మునిసిపల్ ఆఫీసు, గుంతకల్లు.

సాలూరు మునిసిపాలిటీ

ప్రకటన

1960-61 సం॥ రమునకు దినవరి, వారపు మార్కెట్టులు, కొట్లు, బస్సు స్టాండ్రు, గొర్రెల పశువుల కమేలాలు, రోడ్డు మార్జినులలో ఫీజులు వసూలు చేసుటకే హక్కు మార్కెట్టులో నెం. 1/1, 1/2, 1/3, డ్లు గల పర్మిషెంటు గొడవులు వసయిరా పేరు పేరా హక్కులు 1960 సం॥ ఫిబ్రవరి నెల తే 19 వ శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలనుండి అవరమైన దినములు లేదీలలోనూ మునిసిపలు ఆఫీసులో ఈ దినమున వంతికము చెసినవారిచేగాని వారి అనుమతి పొందినవారిచేగాని బహిరంగముగా వేలము వేయబడును. వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు పొందవచ్చును. యస్. జె. సుందరరావు తే 4-2-60 కమీషనరు.

మున్సిపల్ ఆఫీసు, సాలూరు.

నెల్లూరు మునిసిపాలిటీ

క్రింద కొలతలు గల ఆర్. సి. సి. స్టవ్ మెషిన్ తయారు డస్టుబిన్లు 185 నెంబర్లు సప్లయి చేయుటకు 24-2-60 తేదీ సాయంత్రం 4 గంటల వరకు మునిసిపల్ కమిషనరు గారిచే వేలం వేసిన టెండర్లు దాఖలు చేసికొనబడును. డయామీటరు 21-6" ఎత్తు 21-0 మందం. 21" షెల్ మందం. 3/16" రాడ్ వెరియస్ ఫోర్స్ సెంటరుతో ISD స్టాండర్డు డిజైన్ ప్రకారం పూర్తిగా 6" లోతు "N M C" అతుకులతో బరువు నెంబర్లతో వుండవలెను. డెలివరీ నెల్లూరు స్టేషన్ వద్ద యివ్వవలెను. ఒక్కొక్క టెండరు షెడ్యూలు ఫారము ఖరీదు రు 2-00 లు, ఇతర వివరములు కావలసిన వారు మునిసిపల్ ఇంజనీరుకు దరఖాస్తు చేసి, పొందవలెను. ఇష్టదేవకము పరిమాణములు గల నైపుణులచేనే, ఇచ్చట జరుపు పరీక్షకు యీ క్రింది నైపుణులు అగవలెను.

మునిసిపల్ కమిషనరు.

ఆంధ్రప్రదేశ్ హిందూమత ధర్మాదాయ సంస్థల కమిషనరువారి కార్యాలయము, హైదరాబాద్.

నోటీసు దరఖాస్తు నెం. M. A. 1/60-Jdl/Misc. తేది 27-1-60.

మద్రాసు హిందూమత, ధర్మాదాయ సంస్థల చట్టము అక్టు 19 ఆఫ్ 1951 లోని 35 (1) సెక్షన్‌లోని నిబంధనల ప్రకారము నోటీసు.

చిత్తూరుజిల్లా, చంద్రగిరి తాలూకా, తిరుపతి గ్రామములోని తిరుమల తిరుపతి దేవస్థానముల ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, గుంటూరుజిల్లా మామిళ్లపల్లి గ్రామములోని సర్వే నెం. 77/1. యు 1-87 సెంటు యీ క్రింది షెడ్యూలులో విశదముగా తెలిపిన భూమిని విక్రయించుటకు పుత్తరవులు కోరుచూ, దరఖాస్తు చెసియున్నారు గాన, యీ విషయమై ఆసక్తిగలవారందరు సదరు విక్రయము విషయమై తమకుగల ఆక్షేపణలను లేదా సలహాలను వ్రాతమూలకముగా 10-3-1960 తేదీన లేక అంతకుముందుగా తమకు చేరగలట్లు పంపగోరినారు.

షెడ్యూలు

(ఎ) చేయదలచిన వ్యవహారముయొక్క వివరము: బహిరంగ వేలములో భూమిని విక్రయించుట.

(బి) పైన తెలిపినట్లు విక్రయింపదలచిన భూమి వివరములు—సర్వే నెంబరు, విస్తీర్ణము వగైరా విషయములు.

భూమిగల గ్రామం పేరు, తాలూకా, జిల్లా.	సర్వే నెం.	విస్తీర్ణం	హద్దులు
మామిళ్ళపల్లి గ్రామం బాపట్ల తాలూకా, గుంటూరుజిల్లా.	నెం. 77/1	యు. సెం. 1—87	తూర్పు: మొగుచుపల్లి సరసింహారావు వగైరాల భూములకు నీరు పారే పంటకాల్వ. దక్షిణం: బాడా వరదమ్మ పంట పొలములు. పడమర: పాసుగంటి కామేశ్వరమ్మ వగైరాల పంటపొలములు. ఉత్తరం: అమ్మకానికి చూపిన భూమికి నీరుపారే పంటకాల్వ.

(సి) ఇది అమ్మకానికైనచో, సుమారుగా రూగల విలువ రు. 1,000.

కమిషనరు.

భువనేశ్వర్‌లో బాలిక దుర్మరణం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

భువనేశ్వర్, ఫిబ్రవరి 6: నగరంలోని ఒక ముగురు కొలువు తాలూకు నోటపు కంతలోనుంచి పదిమూడేళ్ల బాలిక శవం ఒకదానిని నేడు బయటికి తీశారు. బాగా కుళ్లిపోయివున్న ఈ శవం ప్రభుత్వ ఉన్నత పాఠశాలభవనం యందు నిక్షేపించింది. ఇది ఒక హోటల్ పనివాని కుమార్తెదనట్లు తిరువాతి గుర్తించింది. ఈ పిల్ల కనిపించుటంలేదని గత డిశెంబరే లో పోలీసులకు తెలియబరచటం జరిగింది. గొట్టంలో ముగుసు నీరు నిలిచిపోవుటంవల్ల కుప్పపనివారు పైకంతి తెరవగా ఈ బాలిక శవం కనిపించింది.

పోలీసులు దానిని శవపరీక్షకు పంపించారు.

తెలుగు దేశంలో సిగరెట్లు ఫ్యాక్టరీ

ఐ. ఎల్. టి. డి. కంపెనీ విజ్ఞప్తి

రాజమండ్రి, జనవరి 25: పొగాకు పరిశ్రమలో యేడాదికి ఏరెండు మూడు నెలలో పని ఉంటుంది. మిగతా రోజులలో పనిలేక కార్మికులు అష్టకష్టాలు పడవలసివస్తున్నారు. అటువంటి ప్రమాదాన్ని నివారించేందుకు వీలుగా తెలుగు దేశంలో సిగరెట్ల ఫ్యాక్టరీని నెలకొల్పే సంగతిని ఆలోచించవలసినదిగా ఐ. ఎల్. టి. డి. కంపెనీ పాలకవర్గానికి శ్రీ జోస్యభట్ల సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. ఆంధ్రరాష్ట్ర ఐ. ఎల్. టి. డి. కార్మిక సంఘం నాలుగవ మహాసభకు ప్రారంభిస్తూ శ్రీ సత్యనారాయణ పై విధంగా విజ్ఞప్తి చేశారు.

ఉంగు చెప్పకుండా పొన్నూరు, కోటిపల్లి, కొనూరులలోని ఐ. ఎల్. టి. డి. కేంద్రాలను పాలకవర్గం మూసివేయుటంవల్ల కార్మికులకు కలిగిన కష్టాలను, నష్టాలకోత్సవం చేస్తూ శ్రీ టి. సుబ్బారావు వివరించారు. సభకు సుమారు 800 మంది ప్రతినిధులు వచ్చారు.

ఐ. ఎల్. టి. డి. కంపెనీ పాలకవర్గానికీ, కార్మికులకూ మధ్య సంబంధాలు ఇప్పుడు మెరుగు అయినందుకు శ్రీ సత్యనారాయణ సంతోషం ప్రకటించారు. పాలకవర్గం ఇంకా కొంచెం ఉదారవైఖరిని అవలంబించి యీ గడ్డు కాలంలో కార్మికులకు కొంత భద్రత కల్పించాలని విజ్ఞప్తిచేశారు.

ఆహ్వానసంఘం అధ్యక్షుడు శ్రీ జి. ఎస్. బాలాజీదాసు స్వాగతం చెప్పారు. ఆంధ్రలోని ఐ. ఎల్. టి. డి. కంపెనీలలో మొత్తం 30,000 మంది ఉన్నారు. కంపెనీ పాలకవర్గం అమలులోకి తెస్తున్న మూతివడ్డుల ఫలితంగా కార్మికులు నిరుద్యోగులవుతున్నారని వివరించారు. ఆంధ్రలో సిగరెట్లు ఫ్యాక్టరీ ఒకటి యేర్పాటు చెయ్యడం అవసరమన్నారు.

రాజ్యసభ సభ్యుడు శ్రీ కె. ఎల్. నరసింహం సభకు అధ్యక్షత వహించారు. దేశంలో 9 లక్షల ఎకరాలలో పొగాకుత్పత్తి అవుతోంది. ఈ పరిశ్రమలో విదేశీయుల పెట్టుబడి రు 26 కోట్లదాకా ఉన్నది. సాంకేతికశిక్షణ పొందిన ఒక భారతీయ కార్మికుడు ఇద్దరు పాశ్చాత్య కార్మికులతో సమంగా పని చేయగలడని తాజా లెక్కలవల్ల తెలుస్తున్నదని వివరించారు. కార్మికుల ఇబ్బందులకు ఆహారధాన్యాల ధరలు పెరిగడమే నన్నారు. భారతప్రభుత్వం రూపొందించిన సంక్షేమవిధానం మంచిదే అయినా అమలుజరపడం సర్రిగా జరగడంలేదని విమర్శించారు.

శ్రీయుతులు రెబ్బాప్రగడ రామానందరావు, మంచిరాజు చంద్రశేఖరం, మామిడి అప్పారావు, చిట్టూరి ప్రభాకరచౌదరి, శ్రీమతి వేనూరి శేషమ్మ గారలుకూడా ప్రసంగించారు.

(స్వ. వి.)

కల్యాణదుర్గం పంచాయితీ

ప్రకటన

1960-61 సంవత్సరములో, ఈ పంచాయతీకి సైట్ టాయిల్ బండికి ఒక గున్నను సప్లయి చేయు విషయమునలో మరియు కిరసనాయిల్ సప్లయి చేయు విషయములోను, నీలు వేసిన టెండర్లు పై పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారికి 24-2-60 తేదీ సాయంకాలము 5 గంటల లోపల చేరునట్లు పంపుకోవలయును. డిపాజిట్టు మొత్తమును కూడా చెల్లించవలయును. టెండరు కండీషన్లు, ఆఫీసు పనిచేయు కాలములో వచ్చి తెలుసుకొనవచ్చును. డిపాజిట్టు చెల్లించని వారి టెండర్లు అంగీకరింపబడవు.

(1) సైట్ టాయిల్ బండికి గున్న సప్లయి చేయుటకు. రూ. 25/-

(2) కిరసనాయిల్ సప్లయి చేయుటకు. రూ. 25/-

(సం) కె. వీరారెడ్డి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

కల్యాణదుర్గం పంచాయితీ

ప్రకటన

కల్యాణదుర్గము పంచాయతికి చెందిన పిక్లీ మార్కెట్టు, బస్సు స్టాండు, బండి మోటు, స్లాటరు హౌస్, మాంసము అంగళ్లు, లారీస్టాండు మరియు రోడ్డు మార్జుల సుంకమును 1960-61 సంవత్సరములో వసూలు చేసుకొను హక్కును ఆకులకట్ట, బండెలదొడ్డి కట్టలలో అంగళ్ళు వుండుకొను హక్కుమినహాయించి కల్యాణదుర్గము పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారి వలన 23-2-60 తేదీ మధ్యాహ్నం 3 గంటలకు పంచాయతీ ఆఫీసు వద్ద బహిరంగమైన యేలము వేయబడును. యేలములో పాట పాడదలచినవారు నోటిఫికేషన్ దాఖలు కండిషన్లకు లోబడి ఆస్తి పట్టీలను హాజరు పరచినవారుమాత్రమే యేలము నందు పాల్గొనవలయును.

(సం) కె. వీరారెడ్డి
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,

క్రీడారంగం

ఇన్నింగ్స్ తేడాతో సౌరాష్ట్రపై బొంబాయి విజయం

రంజీట్రాఫీ చాంపియన్‌షిప్: 8 వికెట్లు పుచ్చుకున్న రాంచంద్ బౌలింగ్ ప్రతిభ

బొంబాయి, ఫిబ్రవరి 7: రంజీట్రాఫీ ఛాంపియన్‌షిప్స్ నిశ్చయమవడంలో పోటీలలో బొంబాయి జట్టు కేడిక్కడ ఇన్నింగ్స్ 207 పరుగులతో సౌరాష్ట్రపై విజయం సాధించింది.

బొంబాయిజట్టు లంచి తిరువాత కొడనేసటకే 7 వికెట్లకు 850 పరుగులు చేసి ఇన్నింగ్స్ డిక్లేర్ చేశారు. సౌరాష్ట్రజట్టు రెండవ ఇన్నింగ్సులో 44 పరుగులకే అంతా అవుటయ్యారు. వీరి ఇన్నింగ్సు 82 ని మిషాలకే అలరైంది. రాంచంద్ అమోఘంగా విజృంభించి 12 పరుగులకు ఎనిమిది వికెట్లు పుచ్చుకున్నాడు. ఇతని 9.4 ఓవర్లలోను మూడు మెయిడెన్లు. స్కోర్లు: సౌరాష్ట్ర-మొదటిఇన్నింగ్స్ 99 (దివాన్ 32 పరుగులకు అయిదు వికెట్లు తీసుకున్నాడు.)

బొంబాయి: మొదటి ఇన్నింగ్స్: ఎడు వికెట్లకు డిక్లేర్ చేసి 850 పరుగులు సాధించారు. (యం. యల్. ఆపే 118, యం. యస్. హార్డికర్ 43, యస్. యం. ఇంజనీర్ 50, ఎ. యల్. వాడేకర్ 65 (నాటౌట్), ఆర్. బి. కన్నా 38 (నాటౌట్), టలూభా. 149 కి వాలుగు.)

సౌరాష్ట్ర-రెండవ ఇన్నింగ్స్: 44 (రామచంద్ 12 పరుగులకు ఎనిమిది వికెట్లు తీసుకున్నాడు.)

బొంబాయి: మొదటి ఇన్నింగ్స్: ఎడు వికెట్లకు డిక్లేర్ చేసి 850 పరుగులు సాధించారు. (యం. యల్. ఆపే 118, యం. యస్. హార్డికర్ 43, యస్. యం. ఇంజనీర్ 50, ఎ. యల్. వాడేకర్ 65 (నాటౌట్), ఆర్. బి. కన్నా 38 (నాటౌట్), టలూభా. 149 కి వాలుగు.)

సౌరాష్ట్ర-రెండవ ఇన్నింగ్స్: 44 (రామచంద్ 12 పరుగులకు ఎనిమిది వికెట్లు తీసుకున్నాడు.)

గుజరాత్ బరోడా పోటీ

బరోడా, ఫిబ్రవరి 7: పశ్చిమ మండలం రంజీ ట్రాఫీ పోటీలలో గుజరాత్ నేడు రెండవరోజు ఆఖరున ఫాలో ఆన్ అవుతూ తమ రెండవ ఇన్నింగ్సులో ఒక వికెట్ నష్టానికి 37 పరుగులు సాధించింది.

మొదట్లో బరోడా మొదటి ఇన్నింగ్సులో తొమ్మిది వికెట్లకు 350 పరుగులు చేసి డిక్లేర్ చేసింది. దానికి సమాధానంగా గుజరాత్ ఆటగాళ్లు 137 పరుగులకు అంతా అవుటయ్యారు.

ఢిల్లీ, సర్వీసెస్ ఆట డ్రా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: ఢిల్లీ, సర్వీసెస్ జట్లమధ్య జరిగిన ఉత్తరమండలం రంజీ ట్రాఫీ పోటీ నేడిక్కడ డ్రాతో ఆఖరైంది.

స్వెట్‌మన్‌చే సెంచరీ

పోర్ట్ ఆఫ్ స్పెయిన్, ఫిబ్రవరి 6: కింగ్స్‌టన్‌కన్టే జమైకా కోల్ట్స్‌తో ఆడుతున్న టెస్టు పోటీలో యం. సి. సి. ఆటగాళ్లు తొమ్మిది వికెట్లకు 306 పరుగులు చేసి డిక్లేర్ చేశారు. లంచి తిరువాతి మొదటి అర్థ గంటలో యం. సి. సి. మూడు వికెట్లు పోగొట్టుకున్న మీదట ఇకెట్ కీపర్ స్వెట్‌మన్ 100 పరుగులు సాధించారు.

డెకాథ్‌లన్‌లో జాతీయరికార్డు

లష్కర్‌సింగ్ ప్రతిభ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: అఖిలభారత పోలీస్ క్రీడలు అధికారిక పోటీలలో 22 ఏళ్ళ పంజాబ్ పోలీస్ అధికారి లష్కర్ సింగ్ నేడు ఆఖరి రోజున డెకాథ్‌లన్ క్రీడలో 5918 పాయింట్లు సాధించి జాతీయ రికార్డు నెలకొల్పారు. ఈపోటీలలో స్థాపించబడిన జాతీయరికార్డు ఇది ఒక్కటే.

కృష్ణన్, నరేశ్‌కుమార్‌ల గెలుపు: ఎగ్జిబిషన్ టెన్నిస్

జంషెడ్‌పూర్, ఫిబ్రవరి 7: భారత టెన్నిస్ ఆటగాళ్లు రామనాథన్ కృష్ణన్ నరేశ్‌కుమార్‌లు స్వీడన్ ఆటగాడు (నెం. 5) స్కిమిట్ అఖార్ ఆలీలు ఇక్కడి టాస్ కమ్యూనిటీ సెంటర్ స్టేడియంలో కోర్టు ఎగ్జిబిషన్ ఆటలు ఆడారు.

డబుల్సు ఆటలో కృష్ణన్ నరేశ్‌కుమార్‌లు అఖ్ తార్ ఆలీ, స్కిమిట్‌లతో ఆడి నరుపసెట్లలో (6-2 6-4) గెలుపొందారు.

మొదట్లో జరిగిన సింగిల్స్ పోటీలో కృష్ణన్ 6-1, 6-2 పరుపతో స్కిమిట్‌ను ఓడించాడు. ఇంకో సింగిల్స్ పోటీలో అఖ్ తార్ ఆలీ, నరేశ్‌కుమార్‌ను కుస్తీ తిప్పలో కుండా చెసి 6/8 గేములతో మొదటి సెట్టు గెలిచాడు. అయితే నరేశ్‌కుమార్ రెండవ సెట్టును అతి సేదతో తిరిగి సాధించాడు.

ఆట ముగిసిన అనంతరం శ్రీమతి జహాంగీర్ ఘుండీ ఆట దార్లకు సన్మానం బహూకరించారు.

మైసూరురాష్ట్ర టెన్నిస్: బేపైపుడ్‌కాక్ విజయం

బెంగుళూర్, ఫిబ్రవరి 7: ఆస్ట్రేలియా టెన్నిస్ ఆటగాడు వాల్టర్ పుడ్‌కాక్ రోడీషియా ఆటగాడైన ఎడ్మండ్ లేమన్ పరుపసెట్లలో ఓడించి, మైసూరు రాష్ట్ర టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌ను గెలుపొందాడు.

చేనేత పరిశ్రమ సమస్యలు

శాశ్వత పరిష్కారానికి ప్రగడ కోటయ్య సూచనలు

గుంటూరు, ఫిబ్రవరి 6: ప్రభుత్వం సబ్సిడీలు ఇచ్చినంత మాత్రాన చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలు శాశ్వతంగా పరిష్కారం కావనీ, ఇందుకు ముడిసరుకులు సరసమైన ధరలకు లభింపజేయడం, చీరలు, దోవతుల ఉత్పత్తిని కేటాయించటం, పరిశ్రమకు అవసరమయ్యే పెట్టుబడిని అందజేయడానికి కేంద్ర సహకార బ్యాంకును ఏర్పాటుచేయటం జరగాలనీ, శాసనసభ్యుడు శ్రీ ప్రగడ కోటయ్య ఇటీవల ఇక్కడ చేనేత వారోత్సవ సందర్భములో ఏర్పాటైన సభకు అధ్యక్షత వహిస్తూ సూచించారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ మేడూరి నాగేశ్వరరావు ఉత్సవాన్ని ప్రారంభించారు. దేశంలో నానాటికి విరుద్యోగుల సంఖ్య పెరుగుతోందనీ వీరందరికి పనులు చూపాలంటే కుటీర పరిశ్రమలపై ఆధారపడకతప్పదనీ అయన తమ ఉపన్యాసంలో చెప్పారు. అయితే సామర్థ్యంతో పనిచేస్తున్న చేనేత పరిశ్రమపై దెబ్బతీసి, కొత్త కుటీరపరిశ్రమలను నెలకొల్పాలని భావించటం ఆదరణీయం కాదనీ, ఉన్న కుటీర పరిశ్రమలను రక్షించుకోకపోతే నిరుద్యోగ సమస్య తీవ్రతరం కాగలదనీ హెచ్చరించారు. ఈ కారణంవల్ల, ప్రభుత్వం చేనేతపరిశ్రమను రక్షించవలసిన అవశ్యకతను గుర్తించి, మిల్లులకు, చెమ్మగాలకు మధ్య పోటీలేని విధంగా రెండు పరిశ్రమల అభివృద్ధికి సమన్వయమార్గం కనుగొనాలని సూచించారు.

శ్రీ ప్రగడకోటయ్య ప్రసంగిస్తూ ఇంకా ఇలా అన్నారు: "ఏటా ఈ చేనేత వారోత్సవాలు జరుగుతున్నాయి కాని, చేనేతపరిశ్రమ పరిస్థితులు మాత్రం బాగుపడటం లేదు. ప్రస్తుతం నూలు, రంగులు, రసాయనిక పదార్థాలధరలు విపరీతంగా పెరిగిపోయాయి. అయినా చేనేత పారిశ్రామికుడు మిల్లుతో పోటీపడి, తానుతయారుచేసిన వస్త్రాన్ని అతి చౌకగా అమ్మవలసివస్తోంది. దేశంలో రైతుల తరువాతి, చేనేతపారిశ్రామికులే ఎక్కువమంది ఉన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తుంచుకొని చేనేతపరిశ్రమ రక్షణకు తగు చర్యలు తీసుకోవాలి."

శ్రీ ఆకురాతి ఆంజనేయులు సభికులకు స్వాగతం చెప్పారు. సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ డి. సత్యనారాయణ ప్రభృతులు సభకు హాజరయ్యారు. (స్వ. వి.)

మల్లికార్జున పేటలో అగ్నిప్రమాదం

ఒకయువతి మరణం

హైదరాబాద్, ఫిబ్రవరి 6: మల్లికార్జునపేటలో ఫిబ్రవరి 2 వ తేదీన ఒక ఇంటికి నిప్పు అంటుకొని డి. సుబ్బమ్మ అనే యువతి కాలిపోయింది. పంట ఇంటినుండి నిప్పురవ్వలు లేచినందు ఈ ప్రమాదం సంభవించినట్లు తెలుస్తోంది.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు — ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7.
ఆంగ్లంలో వార్తలు — ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 9]

బుధవారం, ఫిబ్రవరి 10

హైదరాబాదు (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-40 భక్తి రంజని, 7-15 మారెళ్ళ శేషారావు: వయోలిన్, 7-45 సంగీత వాటికా నుండి పాటలు, 8-15 హిం. వా., 8-30 వేణు కుంజు-సంగీత వాటిక.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1 పసుపు కుంకుమ స్త్రీల ప్రత్యేక కార్యక్రమం, 2 సుబుద్ధ సంగీత, 2-10 ఉన్నతి పాఠశాలలకు (ఉర్దూ) 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి. 3-45 ఉన్నతిపాఠశాలలకు. 4-15 క్రీపాద పినాకపాణి.

సా॥ 6 సానిక ప్రకటనలు, 6-5 ప్రా. వా., 6-15 రంగస్థల నాటిక (ఉర్దూ), 7-15 ప్రసంగం (హిందీ), 7-30 బి వలె, 8-30 ఢిల్లీ నుంచి రిలే, 8-50 బి వలె, 9-15 ఉ. వా., 9-30 శ్రీకృష్ణవిలాస సంగీత నాటకం, 10-45 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు (బి)

(42.02 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వలె, 9-15 ప్రసార సమాప్తి.

(30.86 మీటర్లు)

మ॥ 12-30 ఎ వలె, 2-10 టి. సులోచన: వీణ, 2-50 వాతావరణ సూచన.

(60.14 మీటర్లు)

సా॥ 6 ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-15 గ్రా. కార్యక్రమం, 7-30 ద్వారం వెంకటస్వామి నాయుడు: వయోలిన్, 9-15 రేడియో వార్తావాహిని, 9-30 ఎ వలె, 9-45 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-20 శుభోదయం, 6-35 వాద్య సంగీతము, 6-40 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే) 7-15 హైదరాబాద్ వలె, 8-15 హిం. వా. 8-30 హైదరాబాద్ వలె.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1.00 మహిళా సమాజం (హైదరాబాద్ నుండి రిలే) 1-30 క్లారినెట్, వయోలిన్, 2.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, 3-30 వేణువు, 3-45 ఉన్నతి పాఠశాలలకు (హైదరాబాద్ నుండి రిలే) 4-15 వాతావరణ సూచన.

సా॥ 6.00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రా. వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాద్ వలె, 8-30 ఢిల్లీనుంచి రిలే, 8-50 విరాను కార్యక్రమం, 9-15 ఆకాశవాణివాద్య బృందము, 9-30 హైదరాబాద్ వలె. 10-45 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(319.1, మీటర్లు)

ఉ॥ 6-55 మంగళ గానం 7-00 తుది ప్రాబల్ గళ్ 7-10 కార్యక్రమ వివరణ (తమిళము) 7-15 త. వా. 7-30 ద్వారం వెంకటస్వామినాయుడు వయోలిన్ 8-00 మధురగీతం 8-30 సంగీత నాటిక (హైదరాబాద్ నుండి రిలే)

మ॥ 12-30 మధ్యమిక పాఠశాలలకు (తమిళము) 1-00 పెణ్ణులకం 1-30 గాన నుంజరి 1-40 హిం. వా. 1.50 గీత నుంజరి 2-00 తి. వా. 2-10 ఉన్నతి పాఠశాలలకు (తమిళం) 2-40 వాతావరణసూచన.

సా॥ 5-30 సరస్వతీ రాజగోపాలన్ వీణ 6-05 ప్రాంతీయ శెయిదిగళ్ 6-15 గ్రామస్థులకు (తమిళము) 7-15 త. వా. 7-30 ప్రసంగం (తమిళము) 7-45 బి వలె 8.30 ఢిల్లీ నుంచి రిలే 8-50 వాద్యసంగీతం 9-00 టి. డి. జయలక్ష్మి 9-30 శ్రీకృష్ణవిలాస నాటకం-సంగీత నాటిక (హైదరాబాద్ నుండి రిలే) 10.45 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211.3, 41.32 మీటర్లు)

ఉ॥ 6-55 ఎ వలె, 7-15 వాద్య గోష్ఠి, 7-30 ఎ వలె, 8-15 ఎ వలె.

(211.3, 31.28 మీటర్లు)

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమము (తమిళము), 12-30 ఎ వలె. 1-10 "రంగసీమ" 1-40 గాత్ర సంగీతం, 2-00 లలిత సంగీతం, 2-10 ఎ వలె.

(211.3. 60.98 మీటర్లు)

సా॥ 6-30 పాశ్చాత్య సంగీతము, 6-50 సానిక ప్రకటనలు, 6-00 అం. వా. 6-15 ఎ వలె, 6-25 కదంబం, 7-15 బృందగానం, 7-30 ద్వారం వెంకటస్వామినాయుడు (వయోలిన్), (హైదరాబాద్ నుండి రిలే) 9 15 మద్రాసులో ఈ వారం, 9-21 వాద్య సంగీతం, 9-30 పాశ్చాత్య సంగీతం, 10-30 ప్రసార సమాప్తి.

మహాత్మునికి ఆంధ్ర ప్రజల శ్రద్ధాంజలి

స్వాతంత్ర్యయోధుల సంస్మరణ

రాజమండ్రి

శ్రీ విక్రమపాలలో ఉదయం బాలబాలికల రామధూర్, శ్రీ పురాణపండా రాధాకృష్ణ గీతాపఠనమూ జరిగినవి. సాయంత్రం జరిగినసభలో శ్రీ రాధాకృష్ణ (శ్రీ పాలకోడేటి సూర్య ప్రకాశరావు. శ్రీ సుబ్బి సుబ్రహ్మణ్యశాస్త్రి శ్రీ సి. ఎస్. శాస్త్రి గాంధీజీ జీవిత విశేషాలను వివరించారు.

శ్రీ గౌతమి జీవకారుణ్య సంఘం నిర్వహిస్తున్న కుష్ఠురోగుల శిరణాలయం వాసులకు శ్రీ నేటి హిమత్ నుల్లు నుంచాలాలో నూతనవస్త్రములు ఉపహరించారు. శ్రీ తిరువర్తి వంకటస్వామి, శ్రీ గ్రంథి సత్యనారాయణ, మిశాయి పంచిపెట్టారు. కుష్ఠురోగ నివారణ పద్ధతులు వివరించి సంఘ కార్యదర్శి శ్రీ మండవల్లి అరవిందం ప్రసంగించారు.

గుళ్ళదుర్తి

గాంధీ మందిర్‌లో బాపూజీ పండ్రెండవ వర్ధంతి సందర్భంలో ప్రార్థనా సమావేశం జరిగింది. శ్రీ వెంకటరెడ్డి, బాపూజీ అంతిమ ఘడియలను గూర్చి, నిర్యాణ దినంనాటి వివరాలను గూర్చి ప్రసంగించారు. అందరూ బాపూజీ పేమెంట్ విగ్రహానికి పంచి పూలమాలలతో శ్రద్ధాంజలిని సమర్పించారు.

బాపూజీ కలలుగన్నట్టి రామరాజ్య స్థాపనకు నిర్వహిస్తున్న అఖిలభారత ప్రజాతికల ప్రచార నిమిత్తం ప్రజాప్రజాతికల ప్రచారవిభాగం, ప్రారంభించారు. శ్రీ దక్షిణామూర్తి సంపాదకత్వం క్రింద త్వరలోనే ప్లానింగ్ రిపోర్టర్ అనుపేర మాసపత్రికను ప్రారంభించేందుకు నిశ్చయించారు.

కాకినాడ

గాంధీ స్మారకనిధి ఆంధ్రశాఖ ఆధ్వర్యాన నిర్వహిస్తున్న గాంధీ వర్ధంతుత్సవాలు, సమాప్తమైనవి. ఈ ఉత్సవాలను 26 వ తేదీన గాంధీ తత్వ ప్రచార కేంద్రంలో, గాంధీ స్మారక నిధి ఆంధ్రశాఖ అధ్యక్షులు, శ్రీయు. వి. కృష్ణారావు ప్రారంభించారు. ఆ సాయంకాలం జరిగిన మహాసభకు, ప్రముఖ కాంగ్రెసు వారు లు, శ్రీ చాపలి రామసోమయాజులు అధ్యక్షత వహించారు. 27 వ తేదీన, జగన్నాథపురం విద్యాశాఖ గ్రంథాలయంలో శ్రీ పైడా వంకటనారాయణ అధ్యక్షతన జరిగిన సభలో, శ్రీయుతులు తిల్లా ప్రగడ రామచంద్రరావు, జె. ఎ. రామమూర్తి, బొల్లాప్రగడ రామం, గ్రామ పరిశీలనను గురించి ప్రసంగించారు. 28 వ తేదీ సాయంకాలం గాంధీ భవనంలో శ్రీ కొమాండూరి కిరణోపం అధ్యక్షతన జరిగిన సభలో, సాంఘిక వ్యాయామం పై, శ్రీయుతులు మర్ల ఫణి శాస్త్రి, సూరాబత్తుల సుబ్రహ్మణ్యం, మురళిధర శర్మ ప్రసంగించారు. పి. ఆర్. ప్రభుత్వ కళాశాలలో, ప్రిన్సిపాల్ శ్రీ యస్. రామారావు అధ్యక్షతన, 29 వ తేదీన జరిగిన సభలో, గాంధీజీ విద్యా విధానముపై, శ్రీయుతులు విద్వాన్ యస్. సుబ్రహ్మణ్యం, టి. కె. బి, శాస్త్రి, ప్రసంగించారు. నేను పుర మందిరంలో జరిగిన తుది సమావేశానికి, తూర్పుగోదావరి జిల్లా పరిషద్వ్యక్తులు, శ్రీ తోట రామస్వామి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు, పి. వి. రాఘవన్, అమ్మా రామశర్మ, జోనాడాబీ, మునీ అహమ్మద్ పరీఖ్, పాము రామమూర్తి, నారాయణ రావు, బచ్చు సత్యనారాయణ రావు, టి. కె. బి. శాస్త్రి, తిల్లాప్రగడ రామచంద్రరావు ప్రసంగించారు. గాంధీ స్మారక నిధి తత్వప్రచారక, శ్రీ పాలపూడి రామమోహనరావు వందన సమర్పణ చేశారు.

కాకినాడలో వైజ్ఞానిక ఉత్సవాలు

కాకినాడ, జనవరి 25: ఎస్. ఆర్. ఎమ్. వైద్య కళాశాల ఆధ్వర్యాన ఈ నెల 23, 24 తేదీలలో సంస్కృతి పమ్మేళన మహోత్సవాలు జరిగినవి. 23 వ తేదీ కార్యక్రమ

పదవులకై పోటీ తగదు

కార్యకర్తలకు మంత్రి శ్రీ అల్లూరి హితవు

ఖమ్మం, ఫిబ్రవరి 8: పదవులకోసం కాంగ్రెసు కార్యకర్తలు పోటీపడరాదని గ్రామాలలో భిన్నవర్గాలను కలిపి పనిచేయవలసిన కాంగ్రెసు కార్యకర్తల మధ్య ఇటీవల జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రజానిర్మాణశాఖ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు అన్నారు. తిన అధ్యక్షతన విరిగిపోయిన కుటుంబాలు కొరియా లేకుండా పనిచేయగలిగినవి తిప్పనిపని తియి ఇప్పుడు మంత్రిత్వాన్ని పీకించివలసని వచ్చినవారి చెప్పారు. సమావేశానికి శ్రీ కలిదిండి విజ్ఞాన పానిహరాజు అధ్యక్షత వహించారు. గ్రామాలలో ప్రజాసేవద్వారా కాంగ్రెసును బలిష్టం చేయవలసినదిగా కార్యకర్తలకు మంత్రి విజ్ఞప్తిచేశారు.

పౌరసన్మానం

భీమవరంలో మంచినీటి సప్లయి పథకం అమలు జరిపించినందుకుగాను అధికారులను అభినందిస్తూ ప్రజానిర్మాణశాఖ మంత్రి శ్రీ సత్యనారాయణ రాజుకు పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ వాయి వెంకట్రామయ్య పౌర సన్మానపత్రం సమర్పించారు.

భీమవరం ప్రజల అవసరాలు తెలుసుకుని, వీలైనప్రయత్నం జరగకుండేలా మంత్రి సహకారం కావాలని, పార్టీ విభేదాలు లేకుండా పౌర సౌకర్యాలు అభివృద్ధికి సమిష్టిగా పనిచేయగలమని పురపాలకులకు మంత్రి సలహా చెప్పారు.

సంస్కృతి ప్రచారసమితి తిరుపతి సంస్కృతులలో పనిచేసిన పత్రం మంత్రికి శ్రీ పర్వతి పర్వేశ్వరశాస్త్రి సమర్పించారు.

కరణాలపల్లం వ్యాపారస్థుల సంఘ కార్యాలయంలో మంత్రికి శ్రీయుతులు సుంకరి రామప్పయ్య, కొండపల్లి రాయప్పగారలు సన్మానం చేశారు. శ్రీ చెరుకువాడ వెంకటసుబ్బారావు వాగతి విజ్ఞప్తిపత్రం సమర్పించారు. ప్రభుత్వం తిరిగి యీ అర్హతకి సంఘం మీ అభ్యర్థనం పన్నునమూలు చేస్తున్నందుకు మంత్రి సంతోషం ప్రకటించారు. ఇంకా బాగా కృషిచేయగలనని తిగా హితవు చెప్పారు. (స్వ. వి.)

నిజాం ఎసేట్ మాజీ ఉద్యోగులు

పింఛన్‌కోసం ఆందోళన

హైదరాబాదు, ఫిబ్రవరి 7: లోగడ నిజాం సంస్థానం ప్రైవేటు ఎస్టేట్‌లో పనిచేసిన ఉద్యోగులు. వారికు టుంబాలకు తిమకు పింఛన్ ఇప్పించాలని నినాదాలు చేస్తూ నిన్న పురవీధులలో ఊరేగింపు జరిపారు. ఊరేగింపు ముంజీధర్ భవన్‌వద్దనుంచి బయలుదేరి తిరిగి అక్కడికే చేరింది.

నిజాం నివసించే కోఠీప్యాలస్ సమీపంలో ఊరేగింపులను నిషేధించినా నగర పోలీసు కమిషనర్ ఇదివరకే ఉత్తరువులు జారీచేశారు.

ఈ ఊరేగింపు సందర్భంలో వాస్తవానికి ఉద్యోగులు, వారి కుటుంబాలు పాల్గొన్నవి కొద్దిమంది. మాజీ ఉద్యోగులు, వారి కుటుంబాలు పాల్గొన్న కార్యక్రమాలకు నిజాం సంస్థానం విచారం ప్రకటించారు. ఇలాంటి కార్యక్రమాలు వల్ల ఎవరికీ సహాయం లభించదని, ఈ ఉద్యోగులు ఇనాదరకే పింఛన్ హక్కులు వదులుకొని పోవాలంతర భృతి (గ్రాట్యుయిటీ) పొందారనీ ఇదివరకే ప్రకటించారు. ఇకముందటి నుండి ఈ ఆందోళన విరమించకపోతే తిన నిర్ణయాలు తీసుకోవటం జరుగుతుందని కూడా హెచ్చరించారు.

ఇలాంటి ఊరేగింపు జరుగుట ఇదే మొదటిసారి.



శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాంతర కళాశాలల క్రీడలలో షటిల్‌కాక్ పోటీలో గెలుపొందిన పద్మావతి స్త్రీల కళాశాలజట్టు

ఉపయోగకరమైన పరిశ్రమల్లో పెట్టుబడి పెట్టండి

పాలకొల్లు సభలో భాగ్యవంతులకు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు విజ్ఞప్తి

పాలకొల్లు, ఫిబ్రవరి 8: పాతికేళ్ల అలవాటు మానివేసి ఉపయోగకర మైన పరిశ్రమలలో డబ్బును పెట్టుబడి పెట్టవలసినదిగా పాలకొల్లులోని భాగ్యవంతులకు పట్టణ పరిశ్రమశాఖామంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు కోరారు. పట్టణ తేదీన జరిగిన పౌర సన్మాన సభలో విజ్ఞప్తిచేశారు.

మంత్రితో పాటు వారి భార్య శ్రీమతి అన్నపూర్ణాదేవి, పౌర మెంబరు సత్యనారాయణ మొదలైన వారు, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. విజయరాఘవ సింహరాజు, జిల్లా పరిషత్తు వైస్ చైర్మన్ శ్రీ జి. ఎస్. రాజు, శాసన సభ్యులు శ్రీ ఆర్. రామలింగరాజు, డి. లక్ష్మీబాయమ్మ గారలు కూడా విచ్చేశారు. 48 వేలకు ఎస్టేలు గిన రధంలో ఊరేగింపు జరిగింది.

సాయంకాలం జరిగిన సభకు కొడవలి సభ్యులు శ్రీ అదపలి సత్యనారాయణమూర్తి అధ్యక్షత వహించారు. మానిన విచారాలను శ్రీ అల్లూరిదంపతులకు సమర్పించారు. శాసనసభ్యులు శ్రీ డి. పెద్దిరెడ్డి మాట్లాడుతూ పలకొత్సవం జరిపారు.

పట్టణ డాక్టరు పి. గోపాలం ప్రారంభించారు. మొగల్తూరు బస్సులు వేయించవలసినదిగా మంత్రికి విజ్ఞప్తి చేశారు. నక్కల కోటలకు బస్సులు నడిపించవలసిన అవసరం ఉందని చెప్పారు.

పౌరసంఘం ప్రతినిధులు త్వరగా కట్టించి పాలకొల్లు అనుకున్న తెలుపుతూ ఎక్కువ చేయించవలసినదిగాను పశ్చిమగోదావరి జిల్లాలలో రెండవపంటకు నీళ్లు ఇప్పించవలసినదిగాను సభాధ్యక్షుడు శ్రీ సత్యనారాయణమూర్తి కోరారు.

శ్రీ అల్లూరి శ్రీమతి అన్నపూర్ణాదేవి పల్లకి రామాగ్రహానికి చాలా ప్రయోజనం ఉంటుందని మాతృమూర్తి శ్రీయుతులు కొమ్మాలపాటి వెంకటరత్నం చేతులు వెంకటసుబ్బారావుగారలు ఆశించారు.

దేశంలో జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి తిన ప్రసంగంలో వివరించారు. ప్రజలు బాగా సహకరించితే త్వరలో పరిస్థితులు ఇంకా త్వరగా మారుతుందన్నారు.

పౌరసన్మానం

పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ సి. హెచ్. సూర్యారావు మంత్రికి విందు చేశారు. పాలకొల్లలో ప్రజెయిన్ కేజ్ పథకం అమలు జరిపించవలసినదిగాను 50 మంచాలు గల్గిన కొత్త ఆసుపత్రి ప్రభుత్వం ఆసుపత్రికి కట్టించవలసినదిగాను కోరుతూ మంత్రికి పౌరసన్మాన పత్రం సమర్పించారు. ఘనమైన అదాయంతో మూడు ఉన్నత పాఠశాలలు పురపాలక సంఘం నిర్వహించలేకుండా ఉన్నది కనుక బాలికల ఉన్నతపాఠశాల నిర్వహణను ప్రభుత్వానికి మార్చవలసినదిగాను, పురపాలకి ఉద్యోగుల పౌకర్యానికి నివాసగృహాలను నిర్మించవలసినదిగా కూడా కోరారు. శ్రీ బి. వి. సుబ్బారావు ప్రసంగించి తిరువాతి పాలకొల్లు వాణిజ్యమండలి, ఉపాధ్యాయులు సంఘం, తిరిగి సంఘాల తరపున మంత్రికి విజ్ఞప్తులను సమర్పించారు.

సన్మానానికి ముచిత రీతిన మంత్రి శ్రీ సత్యనారాయణరాజు కృతజ్ఞతలు చెప్పారు. ప్రజలు పురపాలక సంఘాలు విరాళాలు ఇస్తే ప్రభుత్వం ఆభివృద్ధి పనులను జరిపిస్తుందన్నారు. పాలకొల్లలోని భాగ్యవంతులు పాత అలవాటును మానివేసి తమకూ కళానికీ ఉపయోగపడే పరిశ్రమలలో తిమ డబ్బు పెట్టుబడి పెట్టాలని విజ్ఞప్తి చేశారు.

మంత్రి గౌరవార్థం శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి రాత్రికి విందు చేశారు. (స్వ. వి.)

అల్లూరి సీతారామరాజు స్మారక మందిరం

భీమవరంలో నిర్మించాలని నిర్ణయం

భీమవరం, ఫిబ్రవరి 8: అల్లూరి సీతారామరాజు స్మారక మందిరం నిర్మించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన సంఘ సభ్యులు ఇటీవల ఇక్కడ సమావేశమయారు. సమావేశానికి ప్రజా నిర్మాణశాఖ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు అధ్యక్షత వహించారు. ఉపసంఘంలో శ్రీయుతులు దండుమూరి అప్పారావు సింహరాజు, మంతెన రాయప్పరాజు, అల్లూరి సత్యనారాయణరాజు గారలు సభ్యులు. ఈ ఉపసంఘం గు. 12 వేల అమలు చేసే ప్రభుత్వం ఇంకో గు. 26 వేల పెట్టి మొత్తంలో ఈ స్మారక మందిరం నిర్మించవలసిన మొదటి అనుకున్నారు. స్మారక మందిరాన్ని భీమవరంలో నిర్మించాలని యీ సంఘం నిర్ణయించింది. మొత్తం గు 1½ లక్షలు అవుతుందని అంచనా. అందులో గు. 50 వేల విరాళంగా వసూలు చేయాలని నిర్ణయించారు. ప్రభుత్వం గు. 1 లక్ష మంజూరు చేసింది. ఈ నిర్ణయం సమావేశంలో ప్రకటించగానే సభికులు వచ్చిన వారిలో కొంతమంది గు. 15 వేల దాకా విరాళాలు ప్రకటించారు.

వాణిజ్యమండలి సన్మానం

శ్రీయుతులు జగన్నాథరాజు, అల్లూరి భాస్కరరాజు, మాదిశెట్టి చంద్రప్రసాదరావులు వెంటరా భీమవరం వాణిజ్యమండలి కార్యాలయానికి మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు వచ్చారు. శ్రీయుతులు బంగారు రాజు, కొత్తపల్లి రామారావు గారలు పౌరసత్కారం చేశారు. శ్రీ ఉదరాజు అప్పారావు రామరాజు స్వాగత విజ్ఞప్తిపత్రం సమర్పించారు. అమ్మకం పన్ను సవరణ బిల్లు అమలులోకి రాకుండా చూడవలసినదిగా మంత్రికి విజ్ఞప్తి చేశారు.

స్వరాజ్యోత్సవంలో అనేక విశాల పరోపకారాలు చేసినవారు. కనుక వ్యాపారస్థులందరికీ తిమకు సమ్మతం ఉన్నదనీ, వ్యక్తిగతంగా మర్యాదలను కలుగచేసి నిజంగా సహకరించారనుకు తిరుగుయత్నం చేస్తానని మంత్రి అన్నారు. అవసరితలేకుండా వ్యాపారం జరిగేందుకు సహకరించవలసినదిగా విజ్ఞప్తి చేశారు. శ్రీ గాదిరాజు జగన్నాథరాజు తందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

పశుగణాభివృద్ధి పథకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8: పశుసంపదకు ఇంగుకు పోషణకల పెంచ్చుకోవడం పంపిణీచేయగలిగే 210 కొత్త గ్రామాలకు ఖర్చు కోసం పథకాన్ని కేంద్ర ప్రభుత్వ వ్యవసాయశాఖ రూపొందించింది. జాతీయ ప్రణాళికలో భాగంగా దీనికి అనుకూల పరిస్థితి ఏర్పడింది.

ఫిబ్రవరి నెల్లలో రేపటి నుంచి 17వ అఖిలభారత పశుసంపదరక్షణ సమావేశం జరుగనున్నది. కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయశాఖ సహాయమంత్రి శ్రీ ఎమ్. ఎ. కృష్ణప్పకు తోడు ముఖ్యులు పాల్గొనే సమావేశాలను పశుసంపదకు తేలుసుకోవలసిన్నది.

(సం) పి. ఎ. రెడ్డి.
కార్యదర్శి, ప.గో. జిల్లా పరిషత్తు.

పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్తు కార్యాలయము, ఏలూరు.

పేలం నోటీసు

పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్తు యాజమాన్యంలో గల పంతులలో కు, ఏలూరులోను L4.60 నుండి 31.3.61 వరకు సుంకములు వసూలు చేసికొను హక్కు 22-2.60 నుండి 27-2-60 వరకు గల వేలంలో టెండరుకు వారు కేటాయించబడును. పాట వివరములను, నిబంధనలను, పాట నోటీసులను, ఫారములను పశ్చిమ గోదావరిజిల్లా పరిషత్తు కార్యాలయమునందు గాని లేక జిల్లా పరిషత్తు పరిపాలనాధికారి లేక ఆ చేసిన ఇవ్వబడ్డ కార్యాలయములలో గాని పొందవలెను. లేదా యేదైన ఆఫీసు పని చేయు సమయమున తెలుసుకోవలెను.

(సం) పి. ఎ. రెడ్డి.
కార్యదర్శి, ప.గో. జిల్లా పరిషత్తు.

పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్తు కార్యాలయము, ఏలూరు.

తినడానికి భయమా?
హ్యాలెట్స్ మిక్‌శ్చర్
భోజనం తరువాత కల్గే కడుపు కొప్పికి సుస్థిరముగా నివారణ కలుగును.
పి. జె. హ్యాలెట్ & పవర్ (ఇండియా) ప్రైవేటు లిమిటెడ్
86/A నడుపబడుచున్న వారుగా స్ట్రీట్, మద్రాసు-3

CJH.835

పేడ్రోలు సమస్యపై మధ్యవర్తి పరిష్కారం

మండలికి చేయకపోతే సమ్మె

మధ్య రైల్వే సిబ్బంది సంఘం హెచ్చరిక

బొంబాయి, ఫిబ్రవరి 7: జీతభత్యాలు తదితర సమస్యల పరిష్కారానికి వెంటనే మధ్యవర్తి పరిష్కారమండలి (ఆర్బిట్రేషన్ బోర్డు) నొకదాన్ని ఏర్పరచకపోయేటటయితే సమ్మె చేస్తామని మధ్య రైల్వే మజ్దూర్ సంఘం కేంద్ర కార్యవర్గం నేడు రైల్వే అధికారులకు హెచ్చరిక చేసింది.

గెంటిన పేకమేడని పగ్గాలు అనుచితంగా, నిస్సహాయకరంగా, చాలా మంది కార్మికులకు సమస్యలుగా ఉన్నవని ఈ సంఘం అధ్యక్షుడు పాలు డెంగ్రి.

ఆహార ధాన్యాల ధరలు పెరిగి జీతాన్ని నిలువ అసమర్థ, ఖర్చులు ధరలంటూ పెరిగి అనుపదగా పాయాలు చేయటంగానీ, తక్కువ ధరలు తగ్గించటం చేయటంగానీ చేయాలని ఈ సంఘం అధికారులను కోరింది.

కేంద్రప్రభుత్వోద్యోగుల పని ఎగవేత

ఈ నెల 18 వ తేదీ శనివారం నాడు పని ఎగవేయాలని కేంద్రప్రభుత్వోద్యోగుల కాన్ఫెడరేషన్ కార్యవర్గం తీసుకున్న నిర్ణయాన్ని ఆ కాన్ఫెడరేషన్ దేశీయమండలి స్వాగతించింది.

పేకమేడ నేకి ఫగ్గాలు అల్లి పుట్టిన్నిమ యిన పనుల్ల నిర్వహించి, అందరికీ ఏకీ కార్యక్రమాన్ని నిర్ణయించుకునే నిమిత్తం కేంద్రప్రభుత్వ ఉద్యోగుల సంఘాలన్నిటి సమావేశం ఒకటి ఈ నెలఖరున దిల్లీలో ఈ మండలి ఏర్పాటయింది.

ఈ నిర్ణయాలను ఇటు కాన్ఫెడరేషన్ చైర్మన్ శ్రీ నాథ్ పాయ్ (పోస్టు మెంటు సభ్యుడు) నలడించారు.

సమ్మె బెదిరింపు అనుచితం

రైల్వే డిప్యూటీ మంత్రి శ్రీ నవాజ్ ఖాన్ ఇవ్వాళ భోపాల్‌లో రైల్వే కార్మిక సంఘాలవారు ఏర్పాటు చేసిన పత్రికాసమావేశంలో ప్రసంగిస్తూ రైల్వే కార్మికులు ఈసమయంలో సమ్మె చేస్తామని బెదిరించటం చాలా అనుచితమన్నారు. ఒక పెంపు కానాథారణలేక పరిహారానికు ప్రమాదం దాపురించింది. మరో చెంప కమిషన్ సిఫార్సులను ప్రభుత్వం గాని, పార్లమెంటుగాని ఇంకా పరిశీలించవలసి లేదు. ఈ పరిస్థితిలో రైల్వే కార్మికుల వాయకులు కొంతకు సమ్మెచేస్తామని బెదిరించటం విమ సమంజసమే వారు బోధపడటం లేదు. కార్మికుల ఇబ్బందుల పట్ల రైల్వేమంత్రి శ్రీ జగజీవన్ రాంకు ఎంతో సానుభూతి వుంది. కమిషన్ నివేదికలపై నిర్ణయాలు చేసేటప్పుడు అన్ని సంగతులూ జాగ్రత్తగా చూస్తారు అని శ్రీ నవాజ్ ఖాన్ అన్నారు.

జాతీయ కార్మిక సంఘం, రైల్వేబోర్డు చర్చలు

రైల్వేలజాబితా, కార్మిక సంఘాలకూ వేతనాలు వచ్చినప్పుడు పరిపతింపులు వాగింపటానికి ప్రస్తుతం వున్న ఏర్పాట్లను ఇంకా మెరుగు పరచడంకోసం జాతీయ రైల్వే కార్మిక సమాఖ్యకూ, రైల్వేబోర్డు నిన్న చర్చించాయి.

రైల్వే సిబ్బందిలో అధిక సంఖ్యాకులకు సంబంధించిన విషయాలను నిర్ణయించుటకు ఈ సమావేశాలతో సంప్రతించాలని నిర్ణయించారు.

వివిధ స్థాయిలలో ఇరుపక్షాల ప్రతినిధుల సమావేశాలలో చర్చలు పూర్తిగా, స్వేచ్ఛగా, అనిమోకిలు లేకుండా జరగేటట్లుగా సర్దుబాటు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని బోర్డు ఛైర్మన్ హామీ ఇచ్చింది.

అన్ని స్థాయిలలోనూ అర్బిట్రేషన్ ఏర్పాటు కంటే కూడా స్వేచ్ఛగా ఇప్పుడు జరుగుతున్నట్లు వుంటున్న అర్బిట్రేషన్ ఏర్పాటు ఇక ముందు కూడా వుండాలని వివిధ స్థాయిలలో పని పేచీలు అక్కడక్కడ పరిష్కరించుకోవలసి ప్రయత్నించాలనీ, అక్కడ ప్రయాణ భేదాలు ఏర్పడిన పనుల్లో పై స్థాయికి రావాలని ఒప్పుకోవడమే పై పద్ధతి.

ఈ విషయాన్ని అర్బిట్రేషన్‌కు పంపవలెనా లేదా అన్నది రైల్వేబోర్డు ఛైర్మన్ నిర్ణయించాలి.

లాండ్రీలకు, సెలూన్లకు లైసెన్సు రుసుం రద్దు

గుడివాడ పురపాలకసంఘ నిర్ణయం

గుడివాడ, ఫిబ్రవరి 8: పురపాలక సంఘం శ్రీ కోగంటి రాజశేఖరప్రసాద్ అధ్యక్షతన ఇటీవల సమావేశమై 1960-61 లో ప్రజలకు లాండ్రీలకు, సెలూన్లకు రద్దు చేయాలని తీర్మానించారు. రాష్ట్రప్రభుత్వం కొలనిలో ఒక ప్రాథమిక పాఠశాల ప్రారంభించాలని నిశ్చయించారు. శ్రీ పాట్లి శ్రీరాములు ఉన్నత పాఠశాలలో 1960 నిలువ గల గ్రంథాలు, కొన్ని పరికరాలు, దోమలింపబడినందున, వీటి మొత్తం విడులకొనుటకు (రైట్ ఆఫ్) నిర్ణయించారు.

ప్రకటన

గుంటూరు జిల్లాపరిషత్ యాజమాన్యములోని క్రింది రేవులలో వసూలయ్యే పన్నులకు సంబంధించి సుంకములను వసూలు చేయుటకు 1960-61 సంవత్సరానికు గాను ఈ కింది తెలియపర్చబడిన తేదీలలో ఆయా స్థలములలో వేలము జరుగుతుంది. ఇతర వివరములను గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయమునుండి పొందవచ్చును.

రేపల్లె తాలూకా		
1. పెనుమూడి, 2. పార్లోట, 3. కొమరాజు గడ్డ.	15-2-60 ఉదయము 10-0 గంటలకు	రేపల్లె టౌనులోని పంగళాలో
4. వెల్లటూరు 5. ఓలేగు	15-2-60 సాయంత్రము 8 గంటలకు	,, ,,
పల్నాడు తాలూకా		
1. దిడి 2. గొట్టిముక్కల	19-2-60 ఉదయము 10 గంటలకు	జిల్లాపరిషత్ హైస్కూలు సురభాలలో

జిల్లాపరిషత్ కార్యాలయం, గుంటూరు.

(సం) యస్. సుబ్బారాయుడు, సెక్రటరీ.

ఎన్నో పరిశ్రమలు



మెట్రిక్ పద్ధతి అవలంబిస్తున్నవి

1959 అక్టోబరు 1వ తేదీన మెట్రిక్ పద్ధతి ప్రవేశపెట్టబడినవారే దేశంలోని అనేక ముఖ్య పరిశ్రమలైన జనపనార, ఇనుము—ఉక్కు, వస్త్రాలు, సిమెంటు, కాగితం, దివ్వె, కాఫీ, మరియు రబ్బరు, ఇంజనీరింగు, అయోరహిత లోహాలు మొదలైనవి ఈ పద్ధతి తూకాలు, కొలతలు అవలంబించ మొదలుపెట్టినవి.

అప్పటినుండి అనేక ఇతర పరిశ్రమలలోకూడా క్రమంగా ఈ పద్ధతికి పరివర్తన ఆరంభమయినది.

1959 అక్టోబరు నుండి కొబ్బరిపిచు పరిశ్రమలో ఈ పద్ధతి ప్రవేశపెట్టడానికి అనుమతి ఈయబడింది. సంవత్సర పరిశ్రమలో 1959 నవంబరు 1వ తేదీ నుండి ఈ పద్ధతికి పరివర్తన ఆరంభమయినది.

వనస్పతి, పెయింట్ల పరిశ్రమలు కూడా 1960 ఎప్రిలు నెలనుండి ఈ పద్ధతి అవలంబించడంతో క్రొత్త అధ్యాయం ప్రారంభమవుతుంది.

1960 ఏప్రిలు 1వ తేదీనుండి పెట్రోలియం, తదితర పెట్రోలియం పదార్థాలు లీటర్లు. ఇతర మెట్రిక్ కొలతలలోనే కొలవడం జరుగుతుంది.

1960 ఆగస్టు నుండి ఈ పద్ధతి కస్టమ్సు, సెంట్రల్ ఎక్సయిజు శాఖలలో కూడా అవలంబింపబడుతుంది.

మార్పు మన మంచికే

మెట్రిక్ పద్ధతి

అంతటా ఒకే పద్ధతి—ఎంతో సులభమైనది

భారత ప్రభుత్వం వారిచే జారీ చేయబడినది

DA 59/032-1

శాస్త్రీయ గ్రంథాలకు ప్రభుత్వ బహుమతులు

శ్రీ హుమయూన్ కబీర్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: "ఏటేటా భారతీయ భాషలలో వచ్చిన ఉత్తమ శాస్త్రీయ విజ్ఞాన గ్రంథాలకు పదివేల రూపాయల బహుమతులను, ఎర్పిఅవటకు ప్రభుత్వం శాస్త్రీయ పరిశోధన శాఖ సిద్ధముగా నున్నది" అని శ్రీ హుమయూన్ కబీర్ అన్నారు.

ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనంలో పాల్గొంటూ భారతీయ విజ్ఞానికి గ్రంథ ప్రదర్శనాన్ని ప్రారంభిస్తూ శ్రీ కబీర్ ఏదేశం వైజ్ఞానికి రంగంలో ఎంతో ముందుకు వెళ్ళవలసి అందులో వైజ్ఞానిక సాహిత్యం విస్తృతమైనదో తెలుస్తుందని అన్నారు.

దేశంలో శాస్త్రీయ వైజ్ఞానిక సాహిత్యం విజ్ఞానశాస్త్రానికి అనుకూలమైన వాతావరణం కల్పించుటకు ఈ సాహిత్యం అత్యవసరమని ఆయన చెప్పారు.

ఆ ప్రదర్శనంలో 4801 పుస్తకాలు ఉంచారు. భారతీయ భాషలలో వచ్చిన పుస్తకాలు 2918 అందులో ఉన్నవి. అందులో 814 హిందీలో ఉన్నవి. ఈ భాషలలో ఇంకా అత్యధిక సంఖ్యలో అత్యల్ప సంఖ్యలో అన్యభాషలు. అందులోనివి శ్రీ మూర్తిమే ప్రదర్శనలో ఉన్నవి.

బాధ్యతలు సరిగా నిర్వహిస్తే సమితులకు విశేషాధికారాలు

చంద్రగిరిసభలో సచార్ సూచన

తిరుపతి, ఫిబ్రవరి 8: ప్రజా సమితులకు ఇచ్చిన అధికారాలను సక్రమంగా వినియోగిస్తున్నట్లు ప్రభుత్వానికి కనిపిస్తే, సమితులకు ఇతోధికంగా అధికారాలివ్వటానికి ప్రభుత్వం సంసిద్ధం కాగలదని గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ చెప్పారు. చంద్రగిరి సంచాయతీ సమితివారు ఏర్పాటు చేసిన గ్రామీణ ఉత్సవాలకు ప్రారంభించేస్తూ సల్లడించారు.

సమితి అధ్యక్షులు శ్రీ ఎ. పట్టాభిరామిరెడ్డి స్వాగతపత్రం సమర్పించారు. శ్రీ సచార్ ప్రారంభించేముందు వాకాటిత్వం అనేది పైపాయి సేవకాక అట్టడుగున ప్రజలను చేరుకోడం చాలా శక్తివంతమైనదిగా తయారుగావాలని ముఖ్యంగా పంచాయతీ స్థాయిలో ఇంగుకు ఎక్కువ అవసరం అని కోరారు. కలలను అన్నారు. పునాది బాగా వేసి నిర్మాణం భద్రంగా ఎలాగుంటే అలాగే ప్రజాస్వామ్యం సుస్థిరంగా వుంటే అట్టడుగుమంచి బాగా నిర్మించుకోవటం రావాలని సూచించారు. సమితులు తమ అధికారాలు జాగ్రత్తగా నిర్వహించాలని కోరారు. గ్రామాలలో కుటుంబాలకు, పశుసంపదకు తగిన పౌష్టికాహారం, పౌరభోజనం పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ పథకాలలో సమితి అధ్యక్షులు కీలక పాత్ర వహించాలంటారని చెప్పారు.

శ్రీ రామనాథ్. యం. పిటియస్సు వందన సమర్పణ చేశారు.

విజయవాడ సంగీత నృత్యకళాశాల

ప్రధాన అధ్యాపకుడుగా బాలమురళీకృష్ణ

హైదరాబాదు, ఫిబ్రవరి 6 విజయవాడలో రాష్ట్రప్రభుత్వము ఏర్పాటు చేసిన సంగీత నృత్య కళాశాలకు ప్రముఖ గాయకుడు శ్రీ బాలమురళీకృష్ణను ప్రధాన అధ్యాపకులుగా నిర్మించడానికి రాష్ట్రప్రభుత్వము వారు పుత్తిగా ఖరారు చేసినట్లు తెలుస్తోంది.

శ్రీ బాలమురళీకృష్ణ నియామకము ప్రకటించబడుటతో నేక కళాశాల ప్రారంభోత్సవం జరుగుతుంది. ఇప్పటికే ఒక అధ్యాపకుని ప్రభుత్వమువారు నియమించారు.

గ్రీస్ లాండ్సుకు ముఖ్య మంత్రిబసమార్పు

హైదరాబాదు, ఫిబ్రవరి 7. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ఇవాళ సికింద్రాబాదులో ఇరుకు తెమవున్న నివాసమునుండి పూర్వముఖ్యమంత్రి నివాసమైన గ్రీన్ లాండ్సుకు బసను మార్చారు.

ఈ కొలనికి సంబంధించిన ప్రధాన సంగతులు మరణించిన స్థానానికి దగ్గరగా వుండటం కారణంగా ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులతో అంత్యక్రియలు జరిపారు.

గంటల పంచాంగం

వికారినామ సం॥ మాఘ శు॥ ద్వాదశి 1960 సం॥ ఫిబ్రవరి 9 మంగళవారం
మం॥ ద్వాదశి 18-41 అ॥ 9 17-48 వ॥ వ॥ లేదు
శు॥ త్రయోదశి ఫిబ్రవరి 10 బుధవారం
బు॥ త్రయోదశి 21-34 పునర్వసు 10-3 వ॥ వ॥ 6-56 అ॥ 8-26 దు॥ వర్జ్యం రా॥ 4-41 అ॥ 6-25 రు॥

ఆంధ్రపత్రిక

ఒకరు తెలియని మొనరించిరి
కడవరకు చుట్టియిమ్ము తన మనంబున తగు జా
కొరుంబలు నవి నిజముగనిరి
కలకాలమును పరమార్థపథములు కెల్లన
గాపాలరాతము।

వికారినామ సం॥ మాఘ శు॥ ద్వాదశి
మంగళవారం

విద్యార్థుల సమస్యలు

విద్యార్థి లోకంలో కన్పిస్తున్న క్రమశిక్షణ రాహిత్యం సమస్య అధికారులను, రాజకీయ నేతలను. విద్యానేత్రులను అమితంగా ఆందోళనపరుస్తూ, ఈ ఎరిస్థితికి కారణా లేమిటో తెలుసుకొనదగిన చర్చలకు దారి తీస్తున్నది. అయితే ఇంతవరకు జరిగిన చర్చలోగాని, ఇప్పుడు జరుగుతున్న చర్చలోగాని, ఇందులో పాల్గొంటున్న ఏ ఒక్కరి మధ్యనూ ఏకీభావం కన్పించడములేదు. కొందరు తల్లిదండ్రులలోపమని, కొందరు విద్యార్థులకు, అధ్యాపకులకు మధ్య సన్నిహితమైన సంబంధము లేకపోవడము కారణమని, మరికొందరు దేశంలోని ఆర్థిక పరిస్థితులు కారణమనా దా లు పెంచుతున్నారు. ఆంధ్ర విద్యామంత్రి తనంతటి వాగా అధ్యాపకులవలనే ఈ అశాంతి వ్యాపిస్తున్నదంటున్నారు.

కేంద్ర విద్యామంత్రి డా॥ శ్రీమాలీ కూడ విద్యార్థులకు, అధ్యాపకులకు మధ్య సన్నిహిత సంబంధాలు లేకపోవడం ఈ అశాంతికి ఒక కారణంగా పేర్కొన్నారు. విద్యా నేత్రుల మాట, రాజకీయ నేతల మాట, ఎట్లావున్నా బయటవుండి చూస్తున్న వారికి మాత్రం ఇవి అన్ని అంతిగా చెప్పుకోగల కారణాలుగా కన్పించడంలేదు. తల్లిదండ్రులు తమ పిల్లలను సరియైన ఒద్దికలో పెట్టలేకపోవడమువల్ల అశాంతి కల్గుతున్నదని వాదించడము అందులో మరి విచిత్రంగా కన్పిస్తున్నది.

తల్లి దండ్రులు తెల్వారు తమ పిల్లలు చెడిపోవాలని కోరుకోరు. కళాశాలకు పోయి, పిల్లలు చెడిపోతూ, పరీక్షలు తప్పుతూ, డబ్బు పాడుచేస్తూవుంటే ఏ విచారిస్తారు. పైగా ఇప్పుడు విద్యార్థి లోకంలో అశాంతి చిన్న పాఠశాలలను, హైస్కూళ్లకు నియమితం అయిలేదు. అనలు అట్టి పాఠశాలల్లో విద్యార్థులు దారితప్పి ప్రవర్తిస్తున్న ఉదాహరణలు కూడ కన్పించడంలేదు. జరుగుతున్న అల్లరులన్నీ విశ్వవిద్యాలయాలలోను, ముఖ్యంగా ఉత్తర హిందూస్తానం విశ్వవిద్యాలయాలలోను కళాశాలల్లోను జరుగుతున్నవి. అక్కడే విద్యార్థి లోకంలో అశాంతి అనండి, క్రమశిక్షణ లేకపోవడం అనండి, వ్యాపిస్తున్నది. ఇందుకు కారణం ఏమిటో విశదంగా విచారణ చేయవలసివున్నది.

కళాశాలకు వచ్చే విద్యార్థులకు "గ్రాయికం" వుండదనడం, వారు ఇంకా పెల్లి దండ్రుల చెప్పుచేతలలో వుండ గలరనుకొనడం, భ్రమే అవుతుంది. సంపాదన విషయంలో కాకపోయినా, స్వయంగా ఆలోచన చేసుకోగల విషయంలో వారి కాళ్లమీద వారు నిలబడే ఈడు ఈ కళాశాలవిద్యార్థులకు వుంటుంది. అట్టివారు ఎందుకు ఇట్లా అశాంతి పాలవుతున్నారో, ఎందుకు క్రమశిక్షణ తప్పుతున్నారో, ప్రవర్తించడం జరుగుతున్నదో, సరిగ్గా, ఆలోచన చేయవలసిన అగత్యం ఇప్పుడు ఏర్పడివుంది.

ఇప్పటి కేంద్ర విద్యాసహాయ సంఘంలో, డా॥ దేశ్ ముఖ్ అట్లా ఆలోచించి, సర్వోపాయాలు కొన్ని విషయాలను పేటతెల్లం చేసివున్నారు. విద్యార్థి లోకంలో అశాంతి పెంపొందడానికి ఆర్థికము, సామాజికము, అయిన కారణాలు అనేకం వున్నా, ఆ కారణాలలో అతి ప్రధానమైనది రాజకీయం అని ఆయన స్పష్టం చేశారు. అందుకు ఆయన కొన్ని ఉపపత్తులను కూడ సూచించారు. దేశంలోని రాజకీయాలను విద్యార్థులు అనుసరించుకుని తిరుగుణం, ఈ కళాశాలా విద్యాభ్యాస తరుణమే అని గ్రహించకల్గిన పక్షంలో డా॥ దేశ్ ముఖ్ చెప్పిన మాటల్లో వున్న యథార్థం అందరికీ గోచరిస్తుంది. విద్యార్థులు విశ్వవిద్యాలయాలలో అక్రమంగా ప్రవర్తిస్తున్నారుకనుక, వారిని అధికారులు గట్టిగా శిక్షించవలసిందేనని నొక్కి వక్కాణించడంకన్నా, ఈ ప్రవర్తనకు ఆధారమైన ప్రథమ కారణాన్ని తొలగించడం అధికారులు, విద్యానేత్రుల, రాజకీయ నేతల, ప్రథమ కర్తవ్యం అవుతున్నదని ఇప్పుడు నేనే చెప్పవలసిన అవసరం లేదు. ఎక్కడ ఏమాత్రం అశాంతి పొటమరించినా, దానిని తమ స్వార్థంకోసం వినియోగించుకునే, రాజకీయనాయకులు వున్నంతవరకు, ఈ అశాంతి తొలగిపోతుందనుకోవడం భ్రమ మాత్రమే అవుతుంది. అంతేగాక, విద్యానేత్రిత్వం లేక రాజకీయనేతలకు పార్టీలలో స్థానాలు కల్పిస్తూ వుండటమువల్ల, విద్యావ్యవస్థలో రాజకీయ కాలుష్యాలను తేవదిస్తున్నది. ఈ విషయాలను గ్రహించి చక్కపెట్టకుంటే తప్ప, విద్యార్థి లోకంలో స్థితిగతులు బాగుపడి అవకాశం ఎంతమాత్రం ద్యోతకంకాదు.

అగ్ని అన్నది అంటకోగానే మీ కాదు. దానికి ఏ గాలో, ఏ సహకారి ఇంధనమో తోడు కావలసి వుంటుంది. ఆ సహకారి ఇంధనాలను లేకుండ చేస్తే, ఆ అగ్ని దాని అంతట అదే చల్లారిపోతుంది. ఇప్పుడు విద్యార్థి లోకంలో అశాంతి విషయంలో ఇదే జరగవలసివుంది. ఇందుకు రాజకీయనాయకులు, అధికారులు, విద్యావేత్తలు, సంసిద్ధులు కాగలరా అన్నదే సమస్య. ఈ సమస్య పక్కనే, విద్యార్థి లోకంలో అశాంతి సమస్యగూడ చాలా భాగం పరిష్కారం అవుతుంది. విద్యార్థులలో, తిక్కిన లోపాలు ఎట్లావున్నా, విశ్వవిద్యాలయాలలో ఉద్యోగాలు లేవదీయడం వల్ల రాజకీయరంగంలో నాయకత్వం లభిస్తుందనే ఆశ అడుగంటి, విద్యాభ్యాసంపట్ల అనురక్తి ప్రబలినప్పుడు క్రమశిక్షణ దాని అంతట అదే క్రమంగా కుదురుకుంటుంది.

విద్యార్థులకు మత, నైతిక విద్యాబోధ: విధిగా జాతీయ సేవ

కేరళకు ఉమ్మడి మంత్రి వర్గం

(1 వ పేజీ తరువాయి)

స్వతంత్రత అన్యోన్యంగా గలుపొందిన త్రివాండ్రం కాంగ్రెసు కార్యవర్గ సభ్యులతో సభ్యత్వానికి అర్జీ పెట్టుకున్నారనే వారిలు కూడా వున్నారు.

శ్రీ తానూపిళ్లై వివరణ

బొంబాయి, ఫిబ్రవరి 7: కేరళ ప్రజా సోషలిస్టు నాయకుడు శ్రీ పట్టం తానూ పిళ్ళై నేడిచ్చిన జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ తిరువనంతపురములో ప్రజా సోషలిస్టుపార్టీ ప్రభావం వున్నంతవరకు ఎన్నికలలో కలిసి పోటీ చేసేవి ప్రజాస్వామ్యపక్షాలు భవిష్యత్తులో కూడా పనిచేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. కేరళ ప్రజలు ఈ తమ ప్రభుత్వాన్ని కోరుతున్నారని కూడా వివరించారు. కమ్యూనిజమనే కేరళలో ఎక్కువ కాలం నిలబడలేదంటూ ఆ రాష్ట్రంలో ఏర్పడనున్న ప్రభుత్వమూ, ప్రజాస్వామిక పక్షాలు కూడా కమ్యూనిస్టులను బలపరుస్తున్నవి, కమ్యూనిజంమీద ఇంకా నమ్మకం వున్న ప్రజాను కూడా ప్రజాస్వామ్యంవైపుకు ఆకర్షించడానికి వ్యక్తిగతమైన ప్రయత్నాలు జరుపుతుంటుందన్నారు. ఇలా కమ్యూనిస్టులను నోడించిన కమ్యూనిస్టు ప్రజాస్వామ్యపక్షాలు భవిష్యత్తులో జరుగనున్న ఎన్నికలలో ప్రజాస్వామ్య మార్గంలో తమతో కూడా వాటాలు కోరుతాయేమోనని కమ్యూనిస్టులు భయపడుతున్నారు. కమ్యూనిస్టులు కోరుకుంటున్నట్టుగా ఇప్పుడే వారి రాజ్యం తిరిగి వస్తుందని అన్నారు.

ఢిల్లీలో జరగనున్న ప్రజాసోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశంలో పాల్గొనడానికి వచ్చి తూ శ్రీ తానూ పిళ్ళై విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యపక్షాలు భవిష్యత్తులో ఎన్నికలలో ప్రజాస్వామ్యంలో తమతో కలవాలని కోరుతున్నట్టు తెలిపారు. ఇలా కలవడం ప్రజాస్వామ్యపక్షాలు తమ కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు, కూలి సర్వోత్తమ సుఖాభివృద్ధికి సమస్త ప్రభుత్వం అవసరమని, ఇప్పుడిది పనిచేయాలన్నారు.

కూడేరులో వైద్యశాలయం

కూడేరులో పంచాయతీ సమితి ఆధ్వర్యమున ఏర్పాటయిన ఆసుపత్రి శ్రీ యస్. కె. రావు 27 వ ప్రారంభోత్సవం గావించారు. గ్రామములో కండ్లు, విద్య, వైద్యము, నీటిసౌకర్యములు కలిగించేందుకు పంచాయతీవారు చూపిన శ్రద్ధను ప్రశంసించారు. ఆదర్శ గ్రామముగా రూపొందించేందుకు ప్రజలు విరాళముగానో శ్రమదానముగానో ఎక్కువ తోడ్పడినందుగా కోరారు. పంచాయతీ అధ్యక్షులను, సమితి ఉపాధ్యక్షులను అభినందించారు. వేలూరు పాలరాయి వైద్యాలయ సాధనకు చేసిన ప్రయత్నము వివరించారు.

కేంద్ర సలహాసంఘ ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: విద్యార్థులచేత జాతీయ సేవ చేయించాలని దేశముఖ్ సంఘం చేసిన సిఫారసులను ఆమోదిస్తూ, వానిని వేగంగా అమలుజరిపించాలని కేంద్ర విద్యా సలహాసంఘంవారు తీర్మానించారు. విద్యాలయాలలో మత, నైతిక విద్యాబోధనకు శ్రీ ప్రకాశసంఘం చేసిన సిఫారసులనుకూడా వీరు ఆమోదించారు.

కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి అధ్యక్షతన జరిగిన ఈ సంఘం రెండురోజులు సమావేశాలు జరిపింది. హైస్కూళ్ల విద్యార్థులచేత జాతీయ సేవ చేయించడంలో అవరోధాలు రాగల చిక్కులను కొందరు సభ్యులు సూచించారు. వానిని కూడ పరిష్కరించి పిమ్మట ఈ పథకాన్ని అమలు జరపాలని అభిప్రాయాన్ని వీరు ప్రకటించారు. విద్యా వ్యవస్థలో అంతర్భాగంగానే ఇది అమలు జరగాలన్నారు.

మత, నైతిక విద్యాబోధనకు శ్రీ ప్రకాశ సంఘం సూచించిన లక్ష్యాలను సమర్థించారు. అదేవిధంగా సిఫారసులను అమలు జరపడంలో విద్యాసంస్థలు, సంఘాలు చేపడ్డ సూచనలను కూడా మన్నించారు. ఈ పాఠ్యగ్రంథాలు కేవలం విద్యార్థులకు మాత్రమేకాక, ఉపాధ్యాయులకు కూడా, అవసరమైన విధానాలు తెలుసుకొనడానికికూడా మూలగ్రంథాలు కావలసివస్తాయి. ప్రతిశాలలో కార్యక్రమాలలో మత విద్యాబోధన అంతర్భాగంగా వుంటుందనేకన్న, ఉపాధ్యాయుల కనీస పథకంలో దీనినికూడా ఒక విభాగంగా చేర్చవలసి వుంటుందని వీరు అభిప్రాయాన్ని ప్రకటించారు.

పరీక్షల పద్ధతి సంస్కరణ, కళితోపమిక్రమం ప్రవేశపెట్టిన యిలా దిగ్బంధపు సంఘాలు వుండాలని, ప్రతి కనీస్కూళ్లలోను విద్యార్థులకు తరిగిన పద్ధతి ఎంపికచేసి తత్వరితం చేయడానికిగాను ఉపాధ్యాయులకు సంబంధించిన సంస్కరణలతో పాటు పరీక్షల

తుత్తిని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర అనాదిబాలుర శరణాలయానికి తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రీ సి. అన్నారావు ప్రారంభోత్సవంచేశారు.

అన్ని వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

కుల మత విచక్షణలేకుండా సర్వవర్గాల ప్రజలకు సహాయం: ముఖ్యమంత్రి హామీ

హైదరాబాద్, ఫిబ్రవరి 8: "జాతి, మత, కుల, ప్రాంతాలకు అతీతముగా దారిద్ర్యము, అజ్ఞానము ఎక్కడ వుంటే దాన్ని అణచి వేయడమే మా లక్ష్యం. ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన ప్రాంతం, ప్రజ ఎక్కడ వుంటే అక్కడ సమగ్రముగా సర్వతోముఖంగా సంపత్సౌభాగ్యాలతో విలసిల్లడానికే మా ప్రభుత్వము శక్తివంచన లేకుండా పాటుపడుతుంది" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య శనివారం రాత్రి గీత పారిశ్రామికుల సమాఖ్యకు ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య తమ ప్రసంగంలో ఇలాచెప్పారు: "దారిద్ర్యము, అజ్ఞానము అనేవి ఏ ఒక్క ప్రత్యేక ప్రాంతము గుత్తికొందలేదు. తెలంగాణా, రాయలసీమ, కోస్తాజిల్లాల్లోకూడా వెనుకబడిన ప్రదేశాలు, ప్రజలువున్నారు. వెనుకబడిన ప్రాంతము, ప్రజ ఎక్కడవుంటే అక్కడ అజ్ఞానాన్ని, దారిద్ర్యాన్ని నిర్మూలించడానికి కృషిచేయాలి. దారిద్ర్యముకూడా ఏ ఒక్క కులములోనే లేదు. బ్రాహ్మణులలోకూడా కటిక పేదరికాన్ని అనుభవిస్తున్నవారు వున్నారు. పేదలైనవారు బ్రాహ్మణులలోవున్నా. వారి జాబితాలోవున్నా. ఇతరకులాలలో వున్నా వారిని సముద్ధరించడానికిప్రభుత్వము పాటుపడవలసిందే. అయితే ఈ దారిద్ర్యము నేది ఆయాకులాలలో తరతరమ్లాయిలతో వుండవచ్చు. భాగ్యవంతులు అన్నికులాల్లోను కొందరు వుంటారు. రాష్ట్ర మంతటా పురోగ్రమముగా, క్రమముగా బాగా వృద్ధిలోకి వచ్చినప్పుడే ప్రజల బాధలు నివారణ కాగలవు."

"గీత పారిశ్రామికుల సహకార సంఘాలు అభివృద్ధిలో రావాలంటే దాన్ని పడిపేవారలోకి దిక్కు పట్టుదలవుత్సాహము, ప్రజలను బాగుచేయాలనే ఆకాంక్ష మిక్కుటముగా వుండాలి. ప్రజాసేవయే పరమావధిగా పెట్టుకోవాలి. శ్రీ॥శ॥ వెంకటరావు గారు గీత పారిశ్రామిక సహకార సంఘాలను ప్రోత్సహించి చక్కని ఆదర్శాన్ని చూపించారు. ఆదేశభక్తుని స్వాతంత్ర్య యోధుని చిరకాలం స్మరించుకొని వారికి మనం భక్తిప్రపత్తులను చెల్లించే మార్గమేమంటే మనకు తప్పక చెప్పిన సహకార సంఘాలను చిత్తశుద్ధితో స్వార్థరహిత దృష్టితో ప్రజాశ్రేయస్సు నేదేవలత్యంగా పెట్టుకొని జీవనాని ప్రజయత్నం చేయడమే, సహకారసేద్యము వల్ల కూడా పేదలకు లాభం చేయాలని మనం ఆత్మం చేస్తున్నాము. స్వంతలాభము కొంతేమానుకొని, పొగాకు పండించకూడా తోడ్పడి సహకార సూత్రాన్ని జీవితములో సర్వరంగాలలో అమలు చేసినప్పుడే మనదేశంలో శ్రేయోరాజ్యము, రామరాజ్యము స్థాపించుకోవాలనే ఆదర్శం సఫలం కాగలదు.

"కష్టించి, చెమటోడ్చి కాయకష్టముతో జీవించే శ్రమజీవులందరికీ శ్రమకు తగిన ఫలము దక్కాలి. కష్టము ఒకరిది ఫలితము మరొకరిది కారాదు. గీత పారిశ్రామిక సహకార సంఘాలవల్ల కంట్రాక్టర్లు దెబ్బతింటున్నారంటున్నారు. కంట్రాక్టర్లు మరొక పరిశ్రమను చేబట్టి తమద్రవ్యాన్ని పరిశ్రమాభివృద్ధికి వినియోగించాలి. నీరాసహకార సంఘాలను చక్కగా నడుపుకొని వేలెట్టి చూపించడానికి వీలులేకుండా వ్యవహరించాలి. నీరాసంఘాలను తాటిచెట్లం సంఘాలుగా మార్చడానికి భారీ పరిశ్రమలకు సంఘంవారు కృషిచేయడం ప్రశంసనీయం. వారి కృషి జయప్రదము కాగలదనీ అది జయప్రదము గాకడానికి ప్రభుత్వము తోడ్పడుతుందనీ ఆశిస్తున్నాను.

సహకార పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ సహకార వ్యాయం చేసేతిలో ప్రారంభించినా, నీతిలో ప్రారంభించినా సంఘబలం దెబ్బతినేవారు ప్రతిఘటించడం సహజమని సమాజోద్ధారకులకు అట్టి ప్రతిఘటనను పరిగణించకుండా పనిచేయడమే తప్ప వేరు మార్గం లేదని నొక్కి చెప్పారు. సహకారోద్యమాన్ని సాఫల్యం చేయడంలో అధికారుల సహకారము మృగ్యముగా కన్పిస్తున్నదని కొన్నిచోట్ల ఆరోపణలు వున్నవనీ అధికారులు సరిగా సహకారము చేయకపోతే దర్యాప్తు తీసుకుంటామనీ చెప్పారు.

శ్రీ వి. లింగయ్య (శ్రీ ఎన్. వెంకటపతి ముఖ్యస్థుంతి), కుటీర పరిశ్రమల మంత్రులు బహుమానాన్ని ప్రశంసించి పేదలకు తోడ్పడుతున్నందుకు అభినందనలు తెలిపారు.

ప్రణాళికారచనలో గణాంకశాఖ ఆవశ్యకత

ఆర్థిక గోష్ఠిలో ప్రవీణుల సలహా

హైదరాబాద్, ఫిబ్రవరి 8: ఏ ఆర్థిక వ్యవస్థ వయినా సరిగా అర్థం చేసుకోవాలంటే ముఖ్యమైన ఆర్థిక సూచీల వివరాలు, మొత్తం ఆర్థిక వ్యవస్థ స్వరూపం రేఖామాత్రగా తెలిసి ఉండాలి-అని జనవరి 29 న ఉస్మానియా విశ్వవిద్యాలయం కామర్సుశాఖ నిర్వహించిన పారిశ్రామిక ఆర్థిక విషయాల గోష్ఠిలో "ఆంధ్రప్రదేశ్ లో గణాంక, ఆర్థిక పరిశోధన"పై పరిశీలనా వ్యాసాన్ని సమర్పిస్తూ ఆర్థికగణాంకశాఖ సీనియర్ డిప్యూటీ డైరెక్టరు బల్వంత్ రెడ్డి అన్నారు.

సేకరించబడే వివరాలు పరిమితంగా ఉంటున్నాయన్నారు. రాష్ట్ర స్థాయిలో ఆర్థికపరిశోధన చాల తక్కువగా జరుగుతున్నదని అభిప్రాయ పడ్డారు. "ప్రణాళికలలో చెప్పిన తిలపెట్టిన నిధిన ప్రాజెక్టుల ఆర్థికాంశాలు పరిశీలింపబడుట" లేదన్న విషయాన్ని ఆయన ప్రత్యేకించి పేర్కొన్నారు.

ఆర్థిక, గణాంకశాఖలచేత ముఖ్యమైన పనులను యీ విధంగా వివరించారు. గణాంకాల సేకరణ, ఆర్థిక సూచీల తయారీ, ఆర్థిక పరిశోధన, వివరాల ప్రచారం.

ఈ పరిశీలనా వ్యాసం పై చర్చను ప్రారంభిస్తూ యీ శాఖను కార్యాచరణ విపులనిగా పరిశీలించాలనీ, ప్రభుత్వశాఖలన్నీ తమభారీ గణాంక సమస్యల విషయంలో విధిగా దీనితో సంప్రతించాలనీ ప్రొఫెసర్ వి. వి. రామనాథం పేర్కొన్నారు. ఇతరులకు పూర్తిగా అందుబాటులో ఉండని పారిశ్రామిక తయారీ కర్తల సంఖ్య వివరాలంటి సప్త సమాచారం తీవ్ర పరిశీలనకు యీ శాఖ పూనుకోవచ్చునని ఆయన భావించారు.

గణాంకాల ఆర్థిక విలువను అంచనా చెప్పటం ముఖ్యమయిన పనులలో ఒకటి అనీ, దీనిని యీ శాఖ తృప్తికరంగా నిర్వహిస్తున్నట్టు కనపడటమే ఆయన అన్నారు. ఇందు నిమిత్తం సంఘటనా సలహా సంఘం ఏర్పాటు మంచిదేమో పరిశీలింపబడవచ్చునన్నారు. కేంద్రం తయారు చేసే ప్రణాళికలు పరిమితమైన ప్రాంతీయ వివరాలు, ప్రాంతీయ సమస్యలు, అవసరాలు, మరియు ప్రాధాన్యతలపై ఆధారపడి ఉండాలంటే ఇప్పుడు రాష్ట్రస్థాయిలో ఆర్థిక పరిశోధనకు హెచ్చు అవసరం ఉంటున్నారు.

చిన్న పరిశ్రమలు చిట్ ఫండ్ వంటి చట్టబద్ధంకాని సంస్థలద్వారా పొందే ఆర్థిక సహాయం అందవా నియమంలో యీ శాఖ కొంత పనిచేయాలని శ్రీయుతులు బి. పి. రావు, కె. టి. రామకృష్ణ గారలు సూచించారు.

మంత్రివర్గంతో సరాసరి సంప్రదింపులకు వీలుగా యీ శాఖను ప్రధాన కార్యదర్శి అధ్వర్యం క్రిందికి తేవడం గురించిదని శ్రీ బి. ఆర్. రెడ్డి అన్నారు.

బ్యాంకు ఆఫ్ బరోడా లిమిటెడ్

మద్రాసు, ఫిబ్రవరి 8. బ్యాంకు ఆఫ్ బరోడాకు 1959 సంవత్సరంలో నికరలాభం రు 3,03,52,216 వయాపైసలు కలిపి రు 31,92,80,087 వయాపైసలు లాభము వచ్చింది.

ఈ మొత్తమునుండి రు 8,75,000 లు జూన్ 30 తో అంతమైన ఆర్థిక సంవత్సరానికి 14% డివిడెండు క్రింద చెల్లించారు. పన్నులకింద రు 4 లక్షలు కేటాయించి ఇప్పుడు డిసెంబరు 31 తో అంతమైన ఆర్థికసంవత్సరానికి 14% బోనస్సు అంటే మామూలు వాటా ఒకటేటికి రు 2.50 లు. బి తిరగతి సాధారణ వాటాకు రు 1.75 బోనస్సు డివిడెండు చెల్లించాలని డైరెక్టర్లు నిర్ణయం చేశారు. ఇందు నిమిత్తము కర్చుఅయ్యే 8 లక్షల 75 వేలబోను మిగిలిన రు 10,42,800.87 లు, సిబ్బందికి చెల్లించవలసిన బోనసు లోబడి, వచ్చేఏడాది కొత్తకు మళ్లిస్తారు.

వివాహం

మద్రాసు, ఫిబ్రవరి 8: శ్రీ మంగళ్వ ఉమా మహేశ్వరరావు కుమారుడు చి॥ కృష్ణబాబిరాజును (శ్రీ గిడుగు సీతాపతి మనుమడు) శ్రీ రంటాల వెంకట సుందరరావు కుమార్తె చి॥ సౌ॥ సూర్యకుమారికి ఈ ఉదయం 9.30 గంటలకు వివాహ మహోత్సవం జరిగింది. పురప్రముఖులు పలువురు విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు.

* * *

మద్రాసు, ఫిబ్రవరి 8: శ్రీ వి. ఇ. ఎస్. సుబ్బదంపతులు నిన్న ఉదయం మైలాపూర్, ఉడిలాండ్సులో శ్రీ చి. పార్థసారథిగారి పుత్రుడు చిరంజీవి చి. రామమోహన్‌కు శ్రీ జి. సంజీవనాథ్ చెట్టి కుమార్తె చి॥సౌ॥ భాగ్యవతి నిర్మలతో వైభవంగా వివాహం చేశారు. ఉదయం ముహూర్తమునకు, సాయంత్రం సత్కారమునకు బంధుమిత్రులువచ్చి వధూవరులను ఆశీర్వదించారు.

రైలు ప్రమాదంలో 32 మంది మృతి

కేంద్ర చిలీలో దుర్ఘటన

సాంటియాగో, ఫిబ్రవరి 7: 500 మంది రాగిని కార్మికులు ప్రయాణం చేస్తున్న ఒక రైలుబండి, ఈ వేళ కేంద్ర చిలీలోని ఆగస్ టెల్సెస్ వద్ద పట్టాలు తప్పి ప్రమాదం పాలైంది.

ఈ ప్రమాదం 32 మంది మరణించారు; 50 మందికి గాయాలుతగిలాయి.

చైనా ధోరణిని భారత్ ఆమోదించదు

(ప వ పేజీ తరువాయి)

చైనా ప్రధానికి మర్యాదపరిచిన ఉత్తర ప్రత్యుత్తరాలను ఎప్పటికప్పుడు పిదపజల చేయడంద్వారా పంగతులన్నీ మీకు తెలియజేస్తూ వచ్చాను. అపరిష్కృతంగావున్న సమస్యలన్నింటిపై పత్రాలలోను శాంతియుతమైన దృక్పథాన్ని తాము అనుసరించడానికి సిద్ధమని చెప్పాను. అనుమానాలకు ఆస్కారం కల్పించకుండా నా ప్రభుత్వం కృషిచేస్తూవుంది. చైనా తనకు తానై చేసుకున్న సర్దుబాటనుగాని, చర్యలనుగాని తాము ఆమోదించేదిలేదని కూడా తెలియచేసింది. కనుక ఈ సమయంలో నా ప్రభుత్వం శాంతియుతమైన దృక్పథాన్ని కలిగివుంటూ, అనువైన సమయంలో సమాలోచనలకు సిద్ధపడుతూ, అవసరమైతే జరిగిన తప్పులకు సవరణగల వైఖరి సంకల్పంతోను, ఆయా తంతోను వుంటున్న విధానాలను అనుసరిస్తున్నది.

చైనా - భారతదేశాల మధ్య సరిహద్దులు ఒడంబడికలు, సాంప్రదాయాలు, వగైరా ద్వారా చిరకాలం కొండటనే నిర్ణీకరించబడ్డాయి. అలాంటి వానినిగురించి మనం అనుసరిస్తున్న విధానాలన్నను, ప్రపంచ ప్రజాభిప్రాయంలో తమమీదివస్తున్న నిత్తడి నల్లను చైనాత్మరలోనే తగిలిన ఒడంబడికలకు రాగలదని మనం ఆశిస్తున్నాము. తద్వారా మాత్రమే పొరుగున వున్న మహత్తర జీవంతో మన ప్రజలు, నా ప్రభుత్వం వాంఛిస్తున్న స్నేహ సంబంధాలు స్థిరపడి, అచిరంలో ఉభయుల శ్రేయస్సుకు తోడ్పడగలవు. మన విధానం, మన సంకల్పం చైనాకు పరిగణనగావుంటం కొనడానికి నా ప్రభుత్వం తీసుకున్న చర్యలు, అనుసరించిన విధానం పరిశీలనదనే ఆశించవచ్చు.

"మనసరిహద్దుల్లో ఏర్పడిన పరిస్థితులు అందుకు సంబంధించిన సమస్యలను గురించి కొంతవరకు చెప్పినప్పుడు వివరించాను. ఇందులో మన దేశప్రజలందరి మనోగతాభిప్రాయాలను, మన భూభాగాలు రక్షణకు మనకు గల దృఢసంకల్పాన్ని ప్రతిబింబించిన గలిగానని భావిస్తున్నాను. అయితే దేశరక్షణ అనేది జాతీయ సమైక్యతతోనే, పటిష్ఠతతోనే మాత్రమే సమకూరగలదు. ఆర్థిక పారిశ్రామిక రంగాలలో అభివృద్ధి ఆశించిన పద్ధతులలో దేశరక్షణకు అవసరమైన సదుపాయాలను, శిక్షణను నిస్వార్థంగాను, వేగంగాను, అందితేయగల విధంగా మన ప్రణాళికలను, ఉత్పాదక శిక్షణను ఆయత్తం చేసుకోవడం, వీటితోపాటు జాతి మొత్తంగా క్రమశిక్షణతో పటిష్ఠమై వుండడం ద్వారానే పూర్తి భద్రత సమకూరగలదు.

చైనా భారత సరిహద్దుల్లోని ఈ పరిణామాలు సంతోషకారణమైనవన్నప్పటికి, మనదేశం మన ఆర్థిక వ్యవస్థ ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చెందడానికి చేస్తున్న కృషిని సడలించలేదు, సడలించరాదు ఇంకా చెప్పాలంటే, ఈ పరిస్థితులవల్ల నేటి ప్రభుత్వం మన ఆర్థికాభివృద్ధికి మరింతగా త్వరపరచడానికి, సమన్వయపూర్వకంగా మెరుగు పరచడానికి అవసరమైన చర్యలు కూడా తీసుకుంటున్నది.

తృతీయ పంచవర్ష ప్రణాళిక

తృతీయ పంచవర్ష ప్రణాళిక వివరాలు సిద్ధమౌతున్నాయని, 1960-61 సంవత్సరాన్ని ప్రాతిపదికగా తీసుకొని జాతీయదాన్ని రెట్టింపు చేయాలనే యోచన కలదని రాష్ట్రపతి చెప్పారు. వ్యవసాయోత్పత్తులు, ఆహార ధాన్యాల అధికోత్పత్తి, భారీయంత్రాల నిర్మాణం, ఉక్కు, విద్యుచ్ఛక్తి, నూనె కర్మాగారాలకు ప్రాధాన్యమిస్తారని సూచించారు. పరిశ్రమలు, గ్రామీణ లఘుపరిశ్రమలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పూర్తి అభివృద్ధికి పల్లెప్రాంతాలకు, పారిశ్రామికప్రాంతాలకు సమన్వయంవల్ల కూడా ఈ ప్రణాళిక లక్ష్యాలుగా వున్నాయన్నారు. మరింతగా ఆర్థికాభివృద్ధికి అనువుగా స్వయంపోషకమైన ఆర్థిక వ్యవస్థ నిర్మాణం, దీర్ఘకాల లక్ష్యంగా వుందన్నారు. నాలవ ప్రణాళిక ప్రాతిపదికలు దీనితో కలవన్నారు. ఇందుకు ప్రజాపట్టుదల, శిక్షణంచని లేని కృషి అవసరమని, జాతీయాభివృద్ధిలో ఇది కీలకమైన దశగా వుందన్నారు. విదేశాల ఆర్థిక సహాయానికి హామీతో అభివృద్ధిపథాలు తెలియజేస్తూ, ఇప్పటి దశలో విదేశసహాయం అవసరమే అయినా, ప్రపంచంలో మిగిలిన ఒడుగుదశలనుకూడా దృష్టిలో వుంచుకొని స్వశక్తిమీద ఆధారపడడానికి ప్రయత్నించాలని సూచించారు. విదేశ కరెన్సీ నిల్వలు పెంచడానికి, పారిశ్రామికోత్పత్తులను మెరుగు పరచడానికి తగిన విధానాలను తన ప్రభుత్వం అనుసరిస్తున్నదని చెప్పారు.

ఇనుము ఉక్కు పరిశ్రమలు

ఇనుము, ఉక్కు ఉత్పత్తి, భారీయంత్ర పరికరాల నిర్మాణాన్ని పెంపొందించుకోవడానికి తోడ్పడతుంది. మూడవ ప్రణాళికలో చేర్చబడుతుందా ప్రభుత్వం అప్పుడే యంత్రపరికరాల ఫాక్టరీకూ, ఇతర పారిశ్రామికాలకు సంబంధించిన చాల పథకాలకు మంజూరు చేసింది. రాంచీలో కనీసభారీయంత్ర పరికరాల ఫాక్టరీలోనూ, సేలంలోని ఉక్కు ఫాక్టరీలోనూ ఉత్పత్తి రెండింతలు అయేటట్టు చేయటమూ, ఫరీదాబాదులోని భారీవిద్యుత్పరికరాల ఫాక్టరీని విస్తరింపజేయటమూ ఈ పథకాలలో వున్నాయి. విద్యుదుత్పాదన కేంద్రాల నిర్మాణము, ఎరువుల ఫాక్టరీల పాపన మొదలైనవాటికి సంబంధించి కూడా చాలా కొత్త పథకాలున్నాయి.

రసాయన పరిశ్రమికూడా చాలా అభివృద్ధి చెందింది. రంగు పదార్థాలూ, మందులు, ప్రేలుడువస్తువులు, ప్లాస్టిక్స్ తయారు చేయటానికి కావలసిన ప్రాతిపదిక ముడిపదార్థాలు సమకూర్చేందుకు 'ఇంటిగ్రేటెడ్ పెట్రోకెమికల్స్ ప్లాంట్' ఒకటి స్థాపించబడుతున్నది.

రైల్వేలకు కావలసిన ఇంజన్లు, పెట్టెలు సహా సమస్త సామగ్రినీ రైల్వేలే తయారు చేసుకొంటున్నాయి. అంతేకాక, అదనంగా ఉత్పత్తిచేసి, ఎగుమతికిఅవసరమైనకొలదీ కూడా కలిగిస్తున్నాయి.

ప్రభుత్వ యాజమాన్యంలో గనుల త్రవ్వకం పని చాలా హెచ్చింది. వృద్ధి చెందుతున్న మన ఆర్థిక వ్యవస్థకు అవసరమైన ఖనిజాలు ఎక్కడ ఎలా లభిస్తాయో పరిశోధించటానికి జియాలజికల్ సర్వేశాఖను విస్తరించాము.

నూనె బావులు

నూనె, నాచురల్ గాస్ కమీషన్‌కు ఏర్పాటుచేశాము. దేశం వివిధప్రాంతాలలో నూనె ఎక్కడ దొరుకుతుందో కనుగొనే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అక్కడ కనుగొనటం కూడా జరిగింది. అస్సాం, బీహారులో ప్రభుత్వ యాజమాన్యాధీన నూనెశుద్ధి కార్మాగారాలకు వలసిన క్రూడాయిలును ఉత్పత్తి చేసేందుకు 60 నూనె బావులను కొట్టటమయింది. అస్సాంలోని శుద్ధికార్మాగారనిర్మాణం చకచకా జరుగుతోంది.

బీహార్‌లోని బరౌనీలో కర్రే శుద్ధి కర్మాగారానికి కావలసిన సామగ్రి పశ్చిమజర్మనీలో రష్యాతో ఒప్పందం చేసుకోవటమయింది.

సాంకేతిక పరిజ్ఞానం కలవారి ఆవశ్యకత

దేశం పారిశ్రామిక మవుతున్నకొలదీ మనకు సాంకేతిక పరిజ్ఞానం కలవారు ఎక్కువమంది కావలసివస్తారని ప్రభుత్వానికి బాగా తెలుసు. అందువలనే పటుబంటివారు ఎక్కువమంది తయారవటానికి అవకాశాలు కలిగిస్తోంది. వీరి హోదానూ, ప్రతిష్ఠలన్నీ పెంచటానికి ప్రయత్నిస్తోంది.

మన అణుశక్తి సంస్థ ప్రశంసనీయమైన ప్రగతిని సాధించింది. మొట్టమొదటి అణువిద్యుదుత్పాదనా కేంద్రాన్ని నెలకొల్పేపని బాగా జరుగుతోంది. దీనికి కావలసిన యురేనియంను బీహారులో తవ్వటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

నౌకా పరిశ్రమ అభివృద్ధి

నౌకా పరిశ్రమను బాగా అభివృద్ధి చెందుతోంది. మరొక లక్షటన్నుల వ్యాపారనౌకలు లభించాయి. సేమసలీ షిప్పింగు బోర్డునూ, నౌకాభివృద్ధి విధినీ స్థాపించటమయింది. స్వాతంత్ర్యంరావటానికి ముందు చాలా లోటుపాట్లతో నడిచి అయిన ఈ పరిశ్రమను ఆధునిక పద్ధతులలో అభివృద్ధి చెందటానికి ప్రభుత్వం సకల సహాయం చేస్తుంది.

పారిశ్రామిక శాంతి

1958 లో తీయబడుచేయబడిన క్రమశిక్షణ నిబంధనావళి మూలంగా పారిశ్రామిక సంబంధాలు మెరుగైనాయి. ఆ సంవత్సరంలోకంటే 1959 లో పని మూలబడిన రోజుల సంఖ్య బాగా తగ్గిపోయింది.

కార్మిక భీమాపథకం - కొత్తప్రాంతాలలో అమలుచేయబడింది. 14½ లక్షమంది కార్మికులు ఈ పథకంవల్ల ఫలితం పొందుతున్నారు. కార్మికుల కుటుంబాలలోని 12 లక్షల మందికూడా ఈ పథకంక్రింద వైద్యసహాయం పొందుతున్నారు.

విద్యాభివృద్ధి

విద్యాభివృద్ధికూడా బాగా జరుగుతోంది. పైన్సు సబ్జెక్టుల బోధనా సౌకర్యాలు, బాలికలకు విద్యావకాశాలు, స్త్రీలకు ఉపాధ్యాయశిక్షణా సౌకర్యాలు హెచ్చాయి. షెడ్యూల్డు కులాలకూ, జాతులకూ చెందిన అగ్రులయిన కాలేజి విద్యార్థులందరికీ స్టైపెండులు ఇవ్వబడుతున్నాయి.

ఆహారోత్పత్తి

మన ఆర్థిక వ్యవస్థకు చాలా ముఖ్యమయినది ఆహారోత్పత్తిని అధికం చేసుకోవటం. ఆహార ధాన్యాల ఉత్పత్తి ఎన్నడూలేని స్థాయిని అందుకొన్నది. 73.5 మిలియన్ టన్నుల ధాన్యాలు ఉత్పత్తి అయాయి. వ్యాపార పంటలు కూడా బాగా పండాయి. వ్యవసాయోత్పత్తి మొత్తంమీద 1957-58 లో కంటే 14.8% పెరిగింది.

అయితే మనం సంతృప్తిచెంది వూరుకోవటానికి వీలులేదు. ప్రతి పాలూ కూడా మనం వాడుకోవటానికీ, నిల్వచేసుకోవటానికీ కూడా ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకోవలసి వస్తోంది. మనకు అసలే తక్కువగా వున్నవిదేశీ ద్రవ్యం ఇందుకు వ్యయం కావలసి వస్తోంది. దేశంలో ఎక్కువ ఉత్పత్తి సాధించటానికై నా ప్రభుత్వ ఎరువులూ, మంచి విత్తనాలూ ఎక్కువగా సరఫరా చేయటానికి ప్రయత్నిస్తోంది. పాసుబాగా చేయటం, తెగుళ్ళవుట్టి పైరులునష్టంకాకుండా చూసుకోవటం పశువులమందబాగా పోషించుకోవటం, ఉత్పత్తి సంబంధంలోనూ, క్రయవిక్రయాలకూ సహకార పద్ధతులు అవలంబించటం, స్వయంపోషకంగా వుండాలన్న పట్టుదల ఇరువుంటేనే వ్యక్తీ, జాతీకూడా వర్ధిల్లటం సాధ్యమవుతుంది.

నీమ్‌కు

పాట
లేనేలేదు
మీ పను చిగుళ్లు
ఆరోగ్యవంతంగా
మీ పళ్లు గట్టిగా
వుండడానికి

2000 సంవత్సరాలుగా
దాని విశ్వసనీయత



నీమ్
టూత్ పేస్ట్

"అందాలరాశి చదవవలసిన" అని పుస్తకం కోరిన వారికి పంపబడును

ఆధునిక టూత్ పేస్టులో వాడబడు అవసరమైన పదార్థము లన్నింటితో కలసి, వేపలోని శక్తివంతమైన భాగమున్నియు పొందియున్న ఒకేఒక టూత్ పేస్ట్

ది కలకత్తా కెమికల్ కం., లి., కలకత్తా-29

NTP-191-TE

దక్షిణ ఇండియా ఆఫీసు: 5/149, బ్రాడ్వే, మద్రాసు-1.

వెంకటేశ్వర స్వామి ఆగ్రహం

విజయవాడ, ఫిబ్రవరి 7:— ఇక్కడి గుర్గిళ్లపాడు మందిరంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆగ్రహించి. పూజారికి, వారి కుటుంబానికి తన ప్రభావాన్ని చూపాడు.

ఈ సంఘటన మొన్న జరిగింది. ఈ వారులో "శ్రీ వెంకటేశ్వర మహాత్మ్యం" సినిమా ప్రదర్శన సందర్భంగా, స్వామి విగ్రహాన్ని ప్రత్యేకంగా విశ్రాంతిచేసి నిత్యనైవేద్యం, పూజలు జరుపుతున్నారు. ప్రజలు కూడా వచ్చి కొబ్బరికాయలు కొడుతున్నారు; పూజలు చేస్తున్నారు. మొన్న సాయంకాలం స్వామి మెడలోని పూలమాల ఊగడం ప్రారంభించింది. గాలికి ఊగుతోందనుకున్నారు. కాని అ సమయంలో గాలి లేదు. అక్కడి పూజారి విగ్రహంవద్దకు వళ్ళబోయాడు కాని ఏదో పాక తిన్నట్లుగా క్రింద పడిపోయాడు. ఇదేవిధంగా మరో ఇద్దరు కూడా పడిపోయారు. అప్పటికి ఒక వ్యక్తికి పూజకం పూని, ఈమధ్య తినకు పూజలు సరిగా జరగడం లేదని, మేళతాళాలు ఎందుకు మానివేసి చేశారనీ స్వామి అన్నాడు. దానిపై యాజమానులు వచ్చి తమ తప్పును క్షమించమని కోరగా, వెంటనే మేళతాళాలతో పూజచేసి, పులిహోర మొదలైనవాటిని నైవేద్యం పెట్టారు. అప్పుడు మాల ఊగడం మానివేసింది; పడిపోయిన వారు లేచారు. (స్వ. వి.)

దేశస్వాతంత్ర్య రక్షణ

అప్రమత్తంగా ఉండాలని

ప్రధానమంత్రి నెహ్రూ హెచ్చరిక

న్యూఢిల్లీ, ఫిబ్ర 7: గతకొద్ది మాసాలలోను మన సరిహద్దుల వద్ద తటస్థించిన క్రమాగడం విషయంలో మనము ఏమరుపాటు లేకుండా అప్రమత్తతతో ఉండవలసి ఉన్నదని అఖిల భారత పోలీస్ క్రీడలు అధిలటిక్ పోటీల ముగింపు సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూ హెచ్చరించారు.

"భారతజాతి ప్రపథమంగా నిర్వర్తించవలసినపని తన స్వాతంత్ర్యరక్షణం. ఈవిధి నిర్వహణలో పోలీసులు, సైన్యము ప్రధాన పాత్ర నిర్వహించవలసి ఉంది. అయినా ప్రజలు స్నేహపూర్వకంగా సహకరించినప్పుడే పోలీసులు తమ కర్తవ్యాన్ని పాలించగలరు" అని ప్రధానమంత్రి స్పష్టం చేశారు.

ఈ పోటీలలో చక్కని దేహనిర్మాణంగల యువకులను చూడగలిగినందుకు ఆనందిస్తున్నానని పేర్కొంటూ అలాంటివారు ఇంకా చాలామంది దేశంలో తయారు కావాలని ఆశిస్తున్నానన్నారు. సహృద్భావంతో జరిగిన ఈ పోటీలు దేశంలోని వివిధ ప్రాంతాల పోలీసులను ఇక్కడి ఏకంచేసి సమైక్యతకు దోహదం కల్పించినందు శ్రీ నెహ్రూ తెలిపారు.

శిక్షణ సంస్థలలో పేర్కొనుండా భాషా సమస్యను పరిష్కరించడం ప్రధాని సంతోషదాయకమైన విషయం. బలాన్ని సమన్వయపరచుటమే, ఈ పోలీసు క్రీడల ముఖ్యోద్దేశమని ప్రధానమంత్రికి స్వాగతం చెబుతూ శ్రీ మల్లిక్ అనే పోలీసు ఉన్నతోద్యోగి ఒకరు వివరించారు. భారత దేశంలోని 450 వేల పోలీసు వారి ప్రతినిధులుగా మనమిక్కడి సమావేశమైనాము. దేశానికి దేశం యొక్క ప్రియతమ నాయకునికి విధేయులమై ఉంటామని మనమీ సందర్భంలో ప్రమాణం చేస్తున్నాము. మన కర్తవ్యతాపాలనలో స్వంతవిషయాలను త్యాగంచేసి, మన ప్రజలకు అడుగుజాడగా నిలవాలని సేవచేయగలమని కూడా మనము బాధచేస్తున్నాము. అని శ్రీ మల్లిక్ ప్రకటించారు.

శ్రీ యం. ఎస్. తిరుమల అయ్యంగార్

నాగార్జునసాగర్ మండలి నిర్వాహకుడుగా నియామకం

హైదరాబాద్, ఫిబ్రవరి 6: నాగార్జునసాగర్ నిర్వహణమండలి నిర్వాహకుడుగా శ్రీ యం. ఎస్. తిరుమల అయ్యంగార్‌ను రాష్ట్రప్రభుత్వము నియమించనున్నదని తెలుస్తోంది.

ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల ప్రత్యేక ప్రధాన ఇంజనీరు శ్రీ యల్. వెంకటకృష్ణ అయ్యార్, రాష్ట్రాల ప్రధాన ఇంజనీరు శ్రీ యస్. గురుస్వామి ప్రధాన ఇంజనీరు (జనరల్) శ్రీ హనుమంతరావు గార్లకు రాష్ట్రప్రభుత్వము నలభై ఏడాదినిపాటు ఉద్యోగ కొలాన్ని పొడిగిస్తూ పుత్తర్వు చేశారు.

మేలైన సిగరెట్టు

ఒక సిగరెట్టు తృప్తిని, కమ్మదనమును యివ్వాలంటే,
ఒక సిగరెట్టు ఆహ్లాదమైన వాసనను, రుచిని కలిగివుండాలంటే,
ఒక సిగరెట్టు రాజసమైన పొగ యిచ్చేదిగా వుండాలంటే,
ఆ సిగరెట్టులోని పొగాకు సమమైన పదును కలిగి వుండాలి.
అటువంటి సిగరెట్టు విల్స్ బర్కిలి —
పదునైన సిగరెట్టు



10 సిగరెట్లు 30 న.పై చూడండి

TSC-6 TG

పిలెంట్లు కావలెను
బాల్వలు, పిల్లు వస్త్రములు విక్రయించుటకు ఏజెంట్లు కావలెను. శాంపిల్సు ఉచితంగా పంపెదము. M/s. Bharat Knitting Works, Ludhiana.

పిలింస్ డివిజన్

వార్తా చిత్ర ప్రదర్శనము

ఈ వారంలో: డాక్టర్ భార్గవకథ, ఇండియాతియాగు, వృద్ధులోనున్న ఉక్కు, జీడిగింజలు, సస్యప్రదేశ్, మన తోకము మరియు ఇటీవలి భారతవార్తా చిత్రాలు. రోజు, మంగళ, బుధ, గురువారములు సాయి 6.గంటలకు. విద్యార్థుల థియేటరు, (మౌంట్ రోడ్) ప్రవేశం 25 పై సైసా.

DA-59/538

టెండరు నోటీసు

ఏలూరు మునిసిపాలిటీ

1960-61 సంవత్సరమునకు ఈ క్రింద వివరించిన వానిని సప్లయి చేయుటకు మునిసిపల్ కమిషనరు లేక వారిచే నియమింపబడిన అధికారిచేగాని 18-2-60 తేదీ సాయి 4 గంటలకు సీలు వేసిన టెండర్లు దాఖలు చేసికొనబడును.

1. మునిసిపల్ ఎడ్డుకు గ్రాసము (గడ్డి) 2. పన్నెర్వెన్సీ పాయుగ్రి, 3. నువ్వులు, 4. పాయిఖానా తొట్లు, 5. లాంతరులకు లైటు డీజిల్ ఆయిల్, డైజినాన్ వగైరా, 6. పెట్రోల్, ఇంజను ఆయిల్ వగైరా-ట్రాక్టర్లకు హెచ్. ఎస్. డి. ఆయిల్.

ఏలూరు మునిసిపల్ ఖజానాలో రు. 1/- చెల్లించి టెండరు ఫారము, టెండరు నోటీసులు పట్టు పొందవచ్చును.

కమిషనరు & మునిసిపల్ హెలు ఆఫీసర్. ఇన్-చార్జి.
మునిసిపల్ ఆఫీసు ఏలూరు

సహకారసంస్థలకు ధనికుల ప్రోత్సాహం

మంత్రి బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి

తెలంగాణా భూమితనఖాబ్యాంకుల సమావేశానికి ప్రారంభోత్సవం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 7: గ్రామీణ ఋణగ్రస్తులు విరివిగా కొనుగోలు చేసి సహకారసంస్థలను బలపరచాలని ఆర్థికమంత్రి శ్రీ కొణిజేటి బ్రహ్మానందరెడ్డి నేడు తెలంగాణా ప్రాథమిక భూమితనఖాబ్యాంకుల ద్వితీయ సమావేశాన్ని ప్రారంభిస్తూ విజ్ఞప్తిచేశారు. శ్రీ పి. వి. రాజేశ్వరరావు అధ్యక్షత వహించారు.

మంత్రి తమ ప్రసంగంలో ఇలా అన్నారు:

"సహకార సంస్థలను అభివృద్ధిపరచటానికి ధనికులు తమపోదర గ్రామీణుల స్థితిగతులు పెరిగేందుకు తమ సేవాన్ని వినియోగించటానికి విలువగా సలహాలు ప్రోత్సాహం ఇవ్వాలి. భూమి తనఖా బ్యాంకులు ఈ గ్రామీణ ఋణగ్రస్తులు (డిబెంచర్లు) కొలిచేసమయంలో జాగ్రత్త చేసిన పిలియినంతి రాబట్టడం ముఖ్యతనం. లంగ్ కేంద్ర భూమి తనఖాబ్యాంక ఈ ఉద్యమం ప్రారంభించి నిర్ణయం గా 16½ శాతం లు పెంచారించింది."

"వ్యవసాయంపై ఆధారపడిన జనాభాకు ఈ బ్యాంకులు ఎంతో సేవచేస్తున్నవి ప్రభుత్వం విడికి తనవంతు సహాయం చేస్తున్నది. ప్రభుత్వ పరపతి పొందుతూ సహకారపరపతి పొందుతూ మేమేలని అంగీకరించినా, ప్రభుత్వం ఈ రంగంనుంచి ప్రస్తుతం పూర్తిగా విరమించుకోవటం సాధ్యమా? అని తోస్తున్నది. ప్రాజెక్టుప్రాంతాలలో తక్కువ ఋణాలివ్వటంలోగల ఉద్దేశం పెరగను అభివృద్ధిపరచి ఉత్పత్తి పెంచటమే. ఈపని సహకార సంస్థలు చేయగలిగినా నాడు ప్రభుత్వం తప్పుకొని, వాటికి ఈబాధ్యత అప్పగిస్తుంది."

"భూమి తనఖా బ్యాంకులలో అధికారం కేంద్రీకరణ కొంచెం ఎక్కువగా కనబడుతుంది. ప్రస్తుతం ఎంతో చిన్న మొత్తం ఋణంగా తీసుకున్నవారికి కేంద్ర భూమితనఖా బ్యాంకు ఆమోదించవలసిందే. పైగా డబ్బు కూడా వారి పంపాలి. కనుక ఏదో కాస్త వికేంద్రీకరణ అవసరమని నా అభిప్రాయం. ప్రాథమిక బ్యాంకులకు ఒక పరిమితి దాకా అయినా ఋణాలు మంజూరుచేసే అధికారం వుండాలి. ఈ విధంగా బాధ్యతలు గుర్తింపజేయడం అవసరం."

"తెలంగాణాలో ప్రాథమిక భూమి తనఖా బ్యాంకులకు ప్రస్తుతం ఎక్స్-ఆఫీషియో అధ్యక్షులుగాను, డైరెక్టర్లుగాను వ్యవహరిస్తున్న ప్రభుత్వాధికారుల స్థానాన్ని ఎన్నుకోబడిన అధికారులు స్వీకరించాలని ఇటీవల ఉత్తర్వులు చేశాము. ఇక తరువాతి చర్య గా ప్రస్తుతం సహకార సంస్థలలో పనిచేసి ప్రభుత్వోద్యోగుల వారే అధికారులను పెరుగుటం జరుగుతుంది. సహకార సంస్థలలో పనిచేసేందుకు బాగా శిక్షణపొంది అనుభవం వుంది. సిబ్బాయితీ గలిగిన వారు కావాలి. గ్రామీణులను చైతన్య వంతులు గావించేందుకు ఒక ఉద్యమం వంటిది ప్రారంభం కావాలి. డిబెంచర్లు జారీ చేయడం వాటి తిరిగి చెల్లింపు వ్యవధి ఏడేండ్లకు తగ్గించటం, వడ్డీ రాతం చేయడం వంటివి ఆకర్షణీయమైనవి. గ్రామీణులు వీటిని ఆదరిస్తారని ఆశిస్తున్నాను."

శ్రీ రాజేశ్వరరావు మరి అన్నారు: "హైదరాబాదు కేంద్ర భూమి తనఖా బ్యాంకును పునర్నిర్మాణం చేసినప్పుడు 12 అనుబంధ ప్రాథమిక శాఖలుండేవి. ఇప్పుడవి 28 వరకు పెరిగాయి. మరో 9 మార్చి ఆఖరుకు ఏర్పడవచ్చు. అవసరాన్ని బట్టి వీటి అధికార ప్రాంతాన్ని పరిమితం చేయవచ్చు."

"1956 డిసెంబరు నాటికి రు 826 వేలు ఋణాలుండేవి 1960 జనవరి 31 నాటికి ఋణాల సంఖ్య రు 4454 లక్షలయింది అంటే లావాదేవీలు ఎక్కువవ వినడానికది నిదర్శనం. ఇంకా ఎక్కువగా రైతులను తోడ్పడవలసి వున్నది. ప్రాథమిక సంఘాలు బాగా పనిచేయడానికి ప్రభుత్వోద్యోగుల ఉచిత సహాయం, సేవ లభించేటట్లు చూడాలని కోరుతున్నాను. బ్యాంకులకు అవసరమైన విధులను కూడా ప్రభుత్వం ఇస్తుందని ఆశిస్తున్నాను. ఇలా ఇస్తే ప్రాథమిక బ్యాంకులకు ఋణాలు మంజూరు చేయడానికి వీలవుతుంది."

సంగ్రహ వార్తలు

హైదరాబాద్, ఫిబ్రవరి 6. నగర పర్మాలు పంచాయతీ సమితి శ్రీ వి. యస్. గౌడ్ అధ్యక్షతన సమావేశమై పది గ్రామాల్లో రిపాయనికి ఎరువులను సహకార సంఘాల ద్వారా పంచి పెట్టాలనే సూచనను ఆమోదించారు. బడ్జెటును పరిశీలించారు.

* * *

పార్లమెంటు సభ్యులు శ్రీ పి. హనుమంతరావు మహబూబ్ నగర్ ప్రభుత్వ బాలికోన్నతి పాఠశాల విద్యార్థినులు తిలి దండ్రుల సంఘము నూ ప్రారంభించారు. పాఠశాలల ఇన్స్పెక్టరు శ్రీమతి కమల అధ్యక్షత వహించారు.

* * *

మహబూబ్ నగర్ నుండి మరో చోటకు బదలీ అయిన సబ్ జడ్జి శ్రీ బద్రి దిన్ సిద్దికి గౌరవార్థం జిల్లా కోర్టులో విందు జరిగింది. పబ్లికు ప్రాసిక్యూటరు శ్రీ గోపాలరెడ్డి శ్రీ సిద్దికి పేరిమ ప్రశంసించారు.

* * *

ఖమ్మంజిల్లా పరిషత్ శ్రీ జె. వెంకటరావు అధ్యక్షతను సమావేశమై అన్నే మూడు వేలకు గా 3,17,586 రూ ఖర్చు అంచనాలు ఆమోదించారు. జిల్లా కలెక్టరు శ్రీ హకీం అలీ కూడా సమావేశానికి హాజరైనారు.

చిన్నరకం కారు తయారీ

ప్రభుత్వానికి ఝూసంఘం సిఫార్సు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 దేశంలో ఒక చిన్నరకం కారును తయారుగా చేయటానికి ఆ అవకాశాలను గురించి పరిశీలించవలసినదిగా ప్రభుత్వం చేసిన నియమించబడిన ఝూ సంఘం తన నివేదికను ప్రభుత్వానికి నేడు సమర్పించింది. భారీ మోటారు కార్ల పరిశ్రమను సాధించిన అభివృద్ధిని కూడా ఈ సంఘం సమీక్షించింది.

ప్రభుత్వం సరిగా నెలా పదిహేను రోజుల్లో ఈ నివేదికపై ఒక నిర్ణయం తీసుకొని ఈ నివేదికను తమ నిర్ణయాన్ని పార్లమెంటుకు నివేదిస్తుంది.

మరో రెండు సంవత్సరాలలో మోటారు కారును సంబంధించిన భాగాలను అన్నిటిని దేశంలో నే తయారు చేయటానికి వీలుగా ఝూ సంఘం అనేక నర్మలను సిఫార్సు చేసినట్లు తెలుస్తున్నది. ప్రస్తుతం కొన్నింటికొలకొర్లలో 70శాతం పైచిలుకు భాగాలు దేశంలోనే ఉత్పత్తి అవుతున్నాయి.

ఒక చిన్నరకం కారును దేశంలో తయారుచేయగల అవకాశం ఉన్నదని ఈ సంఘం అభిప్రాయపడ్డట్లు తెలుస్తున్నది. ఈ కొలతలలో సమూనాలు ఉండాలని సిఫార్సు చేయటప్పటికీ ఈ చిన్న కారు నిలకడగాను, దృఢంగాను, ఒక భారతీయ కుటుంబం ప్రయాణం చేయటానికి అనువుగాను ఉండాలని ఈ సంఘం సూచించింది.

మూలధన వ్యయరహిత వ్యక్తి ఆదాయానికి తగినట్లు వాయిదాల మీద తీర్చే పద్ధతిలో ఈ కారు వెల ఖరీదుగల కొద్దిపాటి కారును ఒక దానిని తయారుచేసి ఇవ్వాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నట్లు నమ్మకంగా తెలుస్తున్నది. ఈ సంఘానికి పరిగ్రహించిన సమూనాలలో మిని మోరిస్, చెవి హిందూస్థాన్ చెవీ ఫియాట్. డి. కె. డబ్ల్యు. రెనాల్, సాండర్ సమూనాలు ఉన్నాయి

కాశీవిశ్వవిద్యాలయం అల్లర్లు

అభియోగాల ఉపసంహరణ

వారణాసి, ఫిబ్రవరి 7: ఈ నెల 17 వ తేదీన జరుగనున్న రాష్ట్రప్రధానోత్సవంలో ఉత్తరప్రదేశ్ గవర్నరు, కాశీ విశ్వవిద్యాలయం డైరెక్టరు అయిన శ్రీ వి. వి. గిరికి డాక్టరేట్ ఆఫ్ లాస్ గౌరవ బిరుదాన్ని బహూకరించటానికి కాశీ హిందూ విశ్వవిద్యాలయ అకడమిక్ కౌన్సిల్ నిర్ణయించింది. శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధన మండలి డైరెక్టర్ శ్రీ యం. యస్. ధారీ హ్మా గౌరవోపన్యాసం చేస్తారు. క్రిందటి సంవత్సరం జరిగిన అల్లర్ల సందర్భంలో విద్యార్థులపైనా సిబ్బందిపైనా మోపిన అభియోగాలన్నిటిని రాష్ట్రప్రభుత్వం ఉపసంహరించుకున్నట్లు అధికారికంగా ప్రకటన జరిగింది.

(వ్య. వి.)

తిరుత్తనిలో దిక్కులేని పిల్లల పోషణ కేంద్రం

తిరుత్తని, ఫిబ్రవరి 6: తిరుత్తని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి తిరితిరి దేవస్థానముల ఆధ్వర్యాన దిక్కులేని బాలురపోషణాలయం ప్రారంభోత్సవం కిందటి నెల 26 వ తేదీన జరిగింది. సభకు శ్రీ కె. సి. వేలి మొదలియార్ అధ్యక్షత వహించారు. శ్రీ మొదలియార్ పతాకావిష్కరణం జరిపారు. దేవస్థానపు సంఘం అధ్యక్షుడు కె. వి. సభ్యుడు శ్రీ దొరకణ్ణు స్వాగతం చెప్పారు.

ఈ శరణాలయంలో 15 మంది పేద విద్యార్థులకు ఆశ్రయమిస్తారని శాసనసభ్యుడు శ్రీ పసల గోపాలరెడ్డి వివరించారు. తరువాత శరణాలయానికి తిరుపతి దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ సి. అన్నారావు ప్రారంభోత్సవం చేశారు. శరణాలయం అభివృద్ధికి సహకారమందించినదిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శ్రీయుతులు పి. వణ్ణముత్తుగం, గంగాధర మొదలి, బూదూరు రామానుజాల రెడ్డి మొదలైన వారు ప్రసంగించారు. శరణాలయంలో చేరిన విద్యార్థులలో ఖర్చులు (ఒకొక్కరు ఒకొక్క విద్యార్థి ఖర్చు) భరిస్తామని శ్రీయుతులు మొదలియారు, ముత్యామి శెట్టి, మోదు మారు గోవిందం పిల్లై, పరమసుందర రాజులు పెట్టీగారలు అన్నారు.

పన్నిధిపురంలోని ఓరియంటల్ అనాథశాల మొదలియారు సత్రంలో యీ శరణాలయాన్ని యేర్పాటు చేశారు. సత్రాన్ని ఉచితంగా శరణాలయానికి ఇచ్చినందుకు కాంచీపురంలోని అధర్మ సంస్థల యజమానులకు పలువురు కృతజ్ఞతలు చెప్పారు. దేవాలయ నిర్వహణాధికారి శ్రీ పి. కణ్ణప్ప వందన సమర్పణ చేశారు. (వ్య. వి.)

ఇంతవరకు టూపుబజారులో వుంటున్న శ్రీశ్రీ ఇన్ స్పెక్టరు జనవరి లో కార్యాలయాన్ని అశోక్ టాకీసుకు ఎదురుగా వున్న జాంబాగ్ రోడ్ నం 5-1-488 నంబరు ఇంటికి మార్చారు.

సూనెగింజలపంట అభివృద్ధిపట్ల శ్రద్ధ

రాష్ట్రాలకు శ్రీ పాటిల్ సలహా

హైదరాబాద్, ఫిబ్రవరి 7: విదేశీ ద్రవ్యాన్ని ఆర్జించిపెట్టే పత్తి వంటి ఆ దాలు లాంటి సూనెగింజల ఉత్పత్తిని పెంపొందించటానికి కృషి చేయవలసిందిగా కేంద్ర ఆహారమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ రాష్ట్రాలను కోరారు. ప్రపంచంలో కల్లా ఈపంటలను ఎక్కువగా పండిస్తున్న భారతదేశంలో ఈ రకాల దిగుబడిని ఎక్కువ చేయటం అవసరం అని శ్రీ పాటిల్ అన్నారు.

శ్రీ పాటిల్ నిన్న ఉదయం యూనివర్సిటీ గ్రౌండ్సులో నూతన భవనాలనద్ద కేంద్ర సూనెగింజల సంఘం 18 వ వార్షిక మహాసభను ప్రారంభించారు. ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, వ్యవసాయ మంత్రి శ్రీరామచంద్రారెడ్డి, వివిధ రాష్ట్రాల నుండి ప్రతినిధులు సమావేశానికి వచ్చారు.

శ్రీ పాటిల్ ఇలా చెప్పారు: "1956-57 లో వివిధ పెద్ద క్రింద పెరుగుతున్న భూమిలో పశువులుగాలు అయినవి ప్రధానమైన సూనెగింజల పాళ అవుతున్నాయి. విదేశీ విషయంలో ప్రపంచంలో కల్లా భారతదేశానికి అగ్రస్థానముగా వుంది. కాని యకరా ఒకటింటే దిగుబడి విషయంలో భారతదేశం 9 వ స్థానంలో వుంది. చైనాలో 1618, బ్రెజిల్ లోని 588. అమెరికాలోని 89 పౌండులతో పోలిస్తే భారతదేశంలో 1951 1956 సగటు దిగుబడి 641 పౌండులుగా వుంది. ఈ పరిస్థితులలో వివిధ రాష్ట్రాలలో పరిశోధన కార్యక్రమాలు జరుగుతూ వుండటం హర్షించదగిన విషయం. తెలుగు రాకుండా చూడటం కూడా అవసరం. వ్యవసాయశాఖల కృషికి తోడుగా సూనెగింజల సంఘం వారు 26 కేంద్ర పరిశీలన కేంద్రాలను ఏర్పాటు చేశారు.

1955-56 లో పరిశోధనల ద్వారా 2½ కోట్లరూపాయల విదేశీ ద్రవ్యం లభించింది. భారతదేశం విదేశీ బజార్లలో పోటీకి నిలబడేందుకు విలువగా వుత్పత్తిని అధికం చేయుటకు రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయగలరని ఆశిస్తున్నారు. దేశంలో వాడకము ఎక్కువ అయినందువలనూ, బ్రెజిల్ చవకగా సరఫరా చేస్తున్నందువలనూ ఇప్పుడు ఎగుమతులు తగుతున్నాయి.

ప్రపంచదేశాలలో భారతదేశం ఆముదాలను ఎక్కువగా పండిస్తున్నది. జెట్ విమానాలకు వాడుతున్నందున ఆముదానికి గిరాకీ ఎక్కువ కలదు. జవుళి, రంగుల పరిశ్రమలలోకూడా ఆముదం వాడుతారు. ఆముదం పదార్థాలు గూర్చి పూనా, హైదరాబాద్ లలోని పరిశోధనా కేంద్రాలలో పరిశోధనలు జరుగుతున్నాయి. భారతదేశంనుండి వుత్పత్తిఅయిన ఆముదం అంతా ఎగుమతి అవుతోంది. కాని ప్రపంచంలోనల్లా ఆముదంపంటనుక్కువగా వున్న బ్రెజిల్ చౌకగా ఇస్తున్నందువలన ఎగుమతులు తగ్గుతున్నాయి. వేరుశనగలు, నువులు, చెలగట మీద్య వంచులమీద ఆముదం వేసి పంట ఎక్కువ చేయుటకు రాష్ట్రాలు కృషి చేయాలి అన్నారు.

కేంద్ర ఆహార వ్యవసాయ శాఖ కార్యదర్శి శ్రీ రంగనాథ సూనెగింజల వుత్పత్తికి సంఘం చేస్తున్న కృషిని వివరించారు.

సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ సీతారామరెడ్డి వందనములర్పించి వివిధ పథకాల అమలుకుగాను రాష్ట్రస్థాయిలో సలహా సంఘమును ఏర్పాటు చేయాలని సూచించారు.

ఎందువల్ల పాంక్స్ 'నో మోస్' తొటనే తప్పక ఎన్నుకొంటారు?



* అవి వాట్సులేని పైథన్ పద్ధతిమీదపనిచేయగలవి
* అవి దోమలను చేరనీయనివి
* అవి డిటర్జెంటుగాపనిచేయు పామర్థ్యముగలవి
* అవి పరిపక్వమైన దరగలవి
* అవి నీటి నిల్వను వృద్ధి చేయునవి

ఇండియా, మలేరియా ఇన్‌స్టిట్యూట్‌వారు ఆమోదించినవి.

జే. బి. నార్టన్ & సన్స్ లిమిటెడ్
స్టీవెన్ హౌస్, కలకత్తా.

JB-5-59

ఆగ్‌ఫా Agfa ఫోటోగ్రాఫీ ద్వారా
సంస్కృతీ వికాసం

ప్రపంచంలోని మహోత్తమ ఫోటోగ్రాఫుల యాత్రా ప్రదర్శనం నగరంలో జరుగుతోంది. ప్రపంచంలోని అనేకజాతుల జీవిత విధానమూ, ఆచారాలూ, కళాశిల్పాలూ, సంస్కృతీ సాంప్రదాయాలూ, బొమ్మలలో చూసేందుకు ఇది అవకాశం కల్పిస్తోంది. ప్రపంచంలోని పుస్తకాలనూ, పత్రికలనూ నలుపు-తెలుపు మెరిసే ఫోటోగ్రాఫులతోనూ, రంగు ఫోటోగ్రాఫులతోనూ నింపివేస్తున్న ఆగ్‌ఫా ఫోటోగ్రాఫీ ద్వారా ఈ గ్రాఫిక్ సంబంధం సాధ్యమైంది. క్రమబద్ధమైన ఫోటోగ్రాఫీ రికార్డుతో గతకాలపు సంస్కృతి గూడా ఆగ్‌ఫా కెమేరాలలో, ఆగ్‌ఫా ఫిల్మ్‌లలో, ఆగ్‌ఫా పేపర్లలో సురక్షితం చేయబడుతోంది.

ఏకైక పంపిణీదారులు
ఆగ్‌ఫా ఇండియా ప్రైవేట్ లి.
బొంబాయి • న్యూఢిల్లీ • కలకత్తా • మద్రాసు

ఆరోగ్యమందు ప్రీతిగలవారు ఎల్లప్పుడూ లైఫ్‌బాయ్‌తో స్నానము చేయుదురు

ఆరోగ్యవంతులైన పిల్లలు మురికిగా నగుదురు. మురికిలో వ్యాధిని గలిగించే క్రిములున్నవి. అవి వారి ఆరోగ్యమునకు విరుదని ప్రమాదకరమైనవి.

లైఫ్ బాయ్ సబ్బు ఈ క్రిములను కడిగివేసి, ఆరోగ్యమును కాపాడును. మీ రున్నూ మీ పిల్లలున్నూ ఎల్లప్పుడూ లైఫ్ బాయ్‌తో స్నానము చేయండి ఇది ఎంతో హాయిని గలిగించును కూడా

హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్‌వారిచే తయారు చేయబడినది

LP.4-X32 TL

భారతీయ కార్మిక వ్యవహారాలదర్శిని

న్యూఢిల్లీ, జనవరి 28: 1958 వ సంవత్సరపు భారతీయ కార్మిక వ్యవహారాల దర్శిని ఇప్పుడే వెలువడింది. భారత ప్రభుత్వ కార్మిక సమాచార కార్యాలయంవారు దీనిని ఏటా ప్రచురిస్తున్నారు. ఉద్యోగకల్పన, వేతనాలు, జీవనప్రమాణం, పారిశ్రామిక సంబంధాలు, కార్మిక సంక్షేమం కార్మిక శాసనాలు ఇత్యాది సమాచారం అంతా ఇందులో పొందుపరచబడింది. దీనివల 12.50 లేదా 19 షిల్లింగుల 6 పెన్నులు. ప్రతులు యీ క్రింది చిరునామా నుంచి తెప్పించుకోవచ్చును. (ప్రచురణల మేనేజరు సివిలు లైన్స్-ఢిల్లీ-8.

గ్రీన్ కోలినోస్

గుణవంతమైన క్లోరోఫిల్‌తో గూడిన టూత్ పేస్టు మీ పళ్లను అతి తెల్లగాను, అతి మెరుపుగాను వుండునట్లు శుభ్రపరచును.

గ్రీన్ కోలినోస్ టూత్‌పేస్టు మీ పళ్లను అతి తెల్లగాను అతి మెరుపుగాను వుండునట్లు దూదిగా శుభ్రపరచును—అదనంగా దంతక్షయము, దుర్వాసన లేకుండా కాపాడును. గ్రీన్‌కోలినోస్‌లో రహస్యమేమనగా గుణవంతమైన క్లోరోఫిల్‌గల అదిక నురుగు. ఇది అతి సన్నని సందులలోకి చొచ్చుకొనిపోయి, మీ పళ్లను ఆరోగ్యవంతముగాను మెరిసే తెల్లగాను వుంచును.

ఎల్లప్పుడూ గ్రీన్ కోలినోస్ అడగండి

Registered User:
GEOFFREY MANNERS & CO. PRIVATE LTD.

F.31 TEL

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd. by S. Radha Krishna, at the Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty St., Madras-1. Editor S. Sambha Prasad. Phone: Madras 2544 & 21747; Hyderabad 5703.